తెలుగునాట వెలుగు
శుభదినానికి నిరీక్షించండి
ఆంధ్ర రిపబ్లిక్
(జాతీయ అభ్యుదయ వారపత్రిక)
● ప్రజాసేవయే ప్రధానలక్ష్యం
● ప్రజాభ్యున్నతే పరమార్థం
ఆంధ్రదేశమంతటా ఏజెంట్లు కావాలి
జె.ఎస్.శాస్త్రి,బి.ఏ., వెల్‌కంప్రెస్,
2-వ లైను బ్రాడీపేట, గుంటూరు.

ఆంధ్రపత్రిక.

"ఉపనిషత్సారము"
శ్రీ ఉపనిషత్స్వాములవారి దశోపనిషదుపన్యాసముల సారము సహా తెలుగున అచ్చు అయినవి.
ప్రతి 1-కి ధర రూ 2-8-0.
బండారు సీతారామయ్య,
గాంధీనగరం, కాకినాడ.

The Andhra Patrika, Madras, { Regd No. 1118 Vol 34 No 68 FRIDAY 13th JUNE 1947 వెల ఒకఅణా { Founder: K. Nageswara Rao

నూత్నపథకాన్ని లీగ్ బేషరతుగా ఒప్పుకోలేదని కాంగ్రెస్ ఆక్షేపణ

హంగరీ ఆంతరంగిక వ్యవహారాల్లో బ్రిటన్ జోక్యం కల్గించుకుంటున్నదట

సోవియట్ విదేశమంత్రి అధిక్షేపణ

నిష్పాక్షిక అంతర్జాతీయ విచారణ జరగవలెనని మాజీ ప్రధాని నాగే విజ్ఞప్తి

లండన్, జూన్ 11: హంగరీ ఆంతరంగిక వ్యవహారాలలో బ్రిటన్ జోక్యం కల్గించుకుంటోందని రష్యన్ విదేశ మంత్రి మోలటావ్ ఆరోపిస్తూ అధిక్షేపణ పంపాడని ప్రభువుల సభలో లార్డు పాకీహామ్ ప్రకటించాడు. బ్రిటిష్ వారు హంగరీ వ్యవహారాలను గురించి వివరాలను తెల్పమని కోరినదానికి ఇది రష్యా పంపిన సమాధానమట.

మాస్కోలోని బ్రిటిషు రాయబారిని హంగరీపరిస్థితులపై వివరాలను సేకరించి, హంగరీపట్ల రష్యావైఖరికి సంజాయిషీని కోరమని, బ్రిటిషుప్రభుత్వం ఆదేశించింది. కొద్దిగంటలక్రిందనే బ్రిటిషు రాయబారి మోలటావ్‌తో జరిపిన సంభాషణ వివరాలు అందివి. పూర్తిగా ఆలోచింపకముందే దానినిగురించి ఏమీ చెప్పటానికి వీలులేదు. కాని బ్రిటన్ హంగరీ ఆంతరంగిక వ్యవహారాలలో జోక్యం కలుగజేసుకుంటోందనటాన్ని నేను వెంటనే బహిరంగంగా ఖండిస్తున్నాను. అని లార్డు పాకీహామ్ అన్నాడు.

అమెరికా కోరిక

వాషింగ్‌టన్, జూన్ 11: మొన్న హంగరీలో జరిగిన ప్రభుత్వమార్పులను గురించిన వివరాలను తెల్పమని అమెరికా ప్రభుత్వం, హంగరీలోని మిత్రరాజ్య కంట్రోల్ సంఘ అధ్యక్షుడు, రష్యన్ ప్రతినిధిఅయిన స్విరిడోవ్‌ను అడిగినట్లు అధికారపూర్వకంగా తెలుస్తున్నది. హంగరీ సమస్యను ఐక్యరాజ్య సమితి యెదుట పెడతామనే బెదరింపు ఈ వార్తలో లేదటగాని, ఆ విధంగా జరుగవచ్చునని సూచింపబడినదట. నాగే ప్రభుత్వాన్ని కూలదోయటంలో రష్యా ప్రభుత్వము యొక్క పాత్ర ఏమిటో చెప్పమనికూడా అమెరికా అడిగిందట. ఈ లేఖ ప్రతులను రష్యన్, బ్రిటన్ ప్రభుత్వములకు అందజేశారట.

ఇదివరకే ఈ వివరాలు కావాలని అమెరికా ప్రతినిధి జనరల్ జార్జి పీమ్సు స్విరిడోవ్‌ను అడిగాడు. కాని స్విరిడోవ్ ఏమీ చెప్పటానికి నిరాకరించాడు.

లార్డ్ వాన్‌సిట్టార్టుకు నాగే లేఖ

లండన్, జూన్ 11: హంగరీలో ప్రజాస్వామిక విధానాన్ని కూలదోసి కమ్యూనిస్టుల ఆధిపత్యాన్ని స్థాపించడానికి రష్యన్ ప్రభుత్వం ఉద్దేశిస్తున్నదని హంగరీ మాజీ ప్రధాని నాగే లార్డు వాన్‌సిట్టార్టుకు ఒక లేఖ వ్రాశాడు. ఇదివరకు నాజీలు ప్రవర్తించినట్లే ఇప్పుడు రష్యన్ పంచమాంగదళం ప్రవర్తిస్తోందని ఈయన వ్రాశాడట. హంగరీ భవిష్యత్తు గురించి అంతర్జాతీయంగా విచారణ హంగరీలో కాకుండా జినీవాలోగాని, న్యూయార్కులోగాని జరగాలి. ముఖ్యమైన పత్రములన్నీ అక్కడికి తేబడాలి. హంగరీలోని న్యాయమూర్తులు కమ్యూనిస్టు వ్యతిరేక రాజకీయ పత్రికలకు న్యాయం చేస్తున్నారా, హంగరీ వ్యవహారాలలో రష్యా ఎందుకు జోక్యం కలుగజేసుకుంటోందికూడా విచారింపబడాలి. తరువాత, ప్రస్తుతపు పోలీసుదళాన్ని మార్చివేసి కొత్త పోలీసు దళాన్ని నిర్మించి అప్పుడు ఎన్నికలు జరపాలని కూడా నాగే వ్రాశాడు.

కామన్సులో బెవిన్ ప్రకటన

లండన్, జూన్ 11: బల్గేరియా శాసనసభలో ప్రతిపక్షాలకు నాయకుడు నికోలాపెట్‌కాఫ్ అరెస్టూ ప్రతిపక్షానికి చెందిన రెండు వార్తాపత్రికల నిషేధం, ప్రతిపక్షానికి సర్వస్వాతంత్ర్యముల నిరోధం, వీటన్నింటి మూలంగా బల్గేరియన్ పరిస్థితిని గూర్చి బ్రిటన్, అత్యంత ఆతురత చెందుతోందని కొన్ని ప్రశ్నలకు సమాధానమిస్తూ మిస్టర్ బెవిన్ ఈ రోజు కామన్సులో అన్నాడు. ఇంత కల్లోలం జరుగుచున్నప్పటికీ, క్రొత్త శాంతి ఒడంబడికలోని 2 వ క్లాజును బల్గేరియన్ ప్రభుత్వం ఏ విధంగా ఆదరిస్తుందో దానిపైనే విదేశాలలో బల్గేరియన్ ప్రభుత్వమునకు లభించే ఆదరణ ఆధారపడి వుంటుంది. అని ఈయన అన్నాడు.

పెట్కాఫ్‌పై ఆరోపణలు ఏమిటని అడుగగా అవేమీ తెలియదు. వచ్చిన చిక్కు అదే అని ఆయన సమాధానమిచ్చాడు.

హంగరీ ప్రధాని నాగే పదవీచ్యుతుడయితే తిరిగి స్వదేశానికి పొమ్మని ఎందుకు సలహా యివ్వరాదని కమ్యూనిస్టు సభ్యుడు గలాచెర్ అడిగాడు. ఆలోచించుకు ఇంకేదైనా రాజ్యం పూచీపడితే అంతవరకు తిరిగి పొమ్మని ఆతనికి నేను సలహా యివ్వలేను అని బెవిన్ సమాధానమిచ్చాడు.

వైస్రాయికి ప్రత్యేక లేఖ

ప్రత్యక్షప్రతిఘటనోద్యమ తీర్మానాన్ని కూడా విరమించుకోలేదనిహెచ్చరిక

"ఏ. ఐ. సి. సి. సమావేశంలోపుగానే ముస్లింలీగ్ వైఖరి స్పష్టపడాలి"

['ఆంధ్రపత్రిక' విలేఖరి]

న్యూఢిల్లీ, జూన్ 11: బ్రిటిష్ ప్రభుత్వం ప్రకటించిన నూత్న రాజ్యాంగపథకాన్ని ముస్లింలీగు పూర్తిగా, బేషరతుగా ఆమోదించిందా, లేదా అనే పెద్దసమస్య ఏర్పడింది. ముస్లింలీగ్ కౌన్సిల్ తీర్మానంపై మీ అభిప్రాయ మేమిటని కాంగ్రెస్‌నాయకులను అడగగా కాంగ్రెస్‌నాయకులు వైస్రాయికి చాలా ఘాటైన ఉత్తరం ఒకటి వ్రాసి పంపినట్లు తెలుస్తున్నది. ముస్లింలీగుకౌన్సిలు నిన్న చేసిన తీర్మానాన్నిబట్టి బ్రిటిషు ప్రతిపాదనలను అంగీకరించినట్లు భావించడానికి ఏమాత్రం అవకాశం లేదని ఈ ఉత్తరంలో కాంగ్రెస్‌పెద్దలు స్పష్టపరిచారు.

అమాత్యపథకాన్ని (1946, మే 16-వ నాటి ప్రతిపాదనలను) కాంగ్రెస్ బేషరతుగా బండితంగా ఒప్పుకోలేదని ఎంతో పట్టుదల చూపిన ముస్లింలీగు ఇప్పుడు ఈకొత్త ప్రతిపాదనల విషయమై ఇంత వొంక తిరుగుడువైఖరిని అవలంబించవలసింది కాదనీ, స్పష్టంగా, నిస్సంకోచంగా అంగీకరించవలసిందనీ కూడా హెచ్చరికచేశారు.

పంజాబు, బెంగాలు రాష్ట్రాలను ముస్లిం, ముస్లిమేతర భాగాలుగా విభజించడమే ఈ పథకంలోని అతి ప్రధానాంశమనీ, కీలకమనీకూడా కాంగ్రెస్ నాయకులు తమ లేఖలో ఉద్ఘాటించినట్లు తెలుస్తున్నది. పంజాబు బెంగాలు రాష్ట్రాల విభజనకు తాము అంగీకరించ జాలమని ముస్లింలీగ్ కౌన్సిలు సభ్యులు తమ తీర్మానంలో పొందుపరిచారు. ఆ మాటకువస్తే జూన్ 3-వ తేదీ పథకాన్ని తాము (ముస్లింలీగువారు) అంగీకరిస్తున్నట్లే లీగ్ కౌన్సిలు తీర్మానంలో లెక్కడాలేదు. ఇంతేగాకుండా, ప్రత్యేక ప్రతిఘటనోద్యమాన్ని సంకల్పించి లోగడ చేసిన తీర్మానాన్ని సైతం ముస్లింలీగు ఉపసంహరించుకోనేలేదు. అమాత్యపథకాన్ని తోసిరాజన్నమీదట ఆ నాడు లీగు ప్రత్యేక ప్రతిఘటనోద్యమ తీర్మానాన్ని ఆమోదించింది.

జూన్ 3 వ తేదీ పథకాన్ని ముస్లింలీగు కౌన్సిలు ఈ తీర్మానంద్వారా అంగీకరించిందనేమీ ఉద్దేశమా అని ప్రశ్నిస్తూ గవర్నర్ జనరల్ మౌంట్ బాటెన్ ద్వారా కాంగ్రెస్ నాయకులు బ్రిటిషు ప్రభుత్వానికి వ్రాసినట్లుకూడా తెలుస్తున్నది.

జూన్ 15-వ తేదీన ఏ. ఐ. సి. సి. సమావేశమయేలోపుగానే ముస్లింలీగు జూన్ 3 పథకాన్ని స్పష్టంగా, బేషరతుగా ఆమోదించడం అవసరమని కాంగ్రెస్‌నాయకులు చాలా పట్టుదలగావున్నారు. ఈ నూత్నపథకాన్ని కాంగ్రెస్ బేషరతుగా ఆమోదిస్తున్నదనే విష

(2 వ పేజీ చూడుడు)

నిజాంస్వాతంత్ర్య ప్రకటన

ఏరాజ్యాంగపరిషత్‌లో చేరదని ఫర్మానా

హైదరాబాదు, జూన్ 12: బ్రిటిషుప్రభుత్వం జూన్ 3 న ప్రకటించిన పథకాన్ని బట్టి, సార్వభౌమాధిపత్యం అంతం కాగానే నిజాం సంస్థానం సర్వస్వతంత్ర ప్రతిపత్తిని ప్రకటిస్తుందని నేడు వెలువడిన నిజాం ప్రభుత్వ ఫర్మానా ప్రకటించినది. హిందూస్థాన్ రాజ్యాంగ పరిషత్తులోగాని, పాకిస్థాన్ రాజ్యాంగ పరిషత్తులోగాని దేనిలోనూ నిజాం చేరదని కూడా ఈ ఫర్మానా ఘంటాపథంగా చెబుతున్నది.

సైన్యవిభజన తతంగం

స్థూలనిర్ణయాలు జరిగినవట

సరిహద్దురాష్ట్రం చేరితే పాకిస్థాన్ మిలిటరీవ్యయాన్ని భరించలేదని సూచన

[ఇండియన్ యునైటెడ్ ప్రెస్]

లండన్, జూన్ 11: సైనికుల మతాన్నిబట్టి కాకుండా వారి వారి మాతృస్థానాల ననుసరించి రెండు అధినివేశ రాజ్యాలకూ భారత దేశ సైన్యాన్ని విభజిస్తారని నమ్మకంగా తెలుస్తున్నది. విభజన విధానాన్ని గూర్చి ప్రభుత్వ రక్షణశాఖతో ఆక్కిలెక్ సంప్రతింపులు జరుపుతున్నాడనీ, కేంద్రప్రభుత్వోద్యోగులూ, సైనికాధికారులూ, మందుగుండు సామగ్రి మొదలైన వివిధ విభజన విషయాలలోనూ చాలావివరాలు నిశ్చయమైనాయనీ లండన్ వర్గాల వారు విశ్వసిస్తున్నారు. అఖిలభారత కాంగ్రెస్ కమిటీ విభజన కామోదం ప్రకటించడం తోటే ఆక్కిలెక్ సైన్యవిభజన సూత్రాలను వెల్లడిస్తాడని అనుకుంటున్నారు.

ఈ విధమైన సైన్య విభజన వల్ల పాకిస్థాన్‌కు మంచి సైన్య లభిస్తుంది కాని సైనికాధికారులు మాత్రం తక్కువవుతారని తెలుస్తోంది. రాబోయే పాకిస్థాన్ ప్రభుత్వం అంగీకరించే టట్లయితే ఇండియన్ ఆర్మీ అధికారులను పాకిస్థాన్ సైన్యంలో చేరడానికి ప్రోత్సహిస్తారని అంటున్నారు. సైన్య విభజన సన్నాహాలు తీవ్ర వేగంలో జరుగుతున్నప్పటికీ పాకిస్థాన్ రక్షణ వ్యయం విపరీతంగా ఎక్కువయే అవకాశం ఉండడంవల్ల భారతదేశాని కంతకూ ఒకే సైన్యం అంగీకరింపబడవచ్చునన్న ఆశను బ్రిటిషు ప్రభుత్వం పూర్తిగావదులుకోలేదని విశ్వసనీయవర్గాల ద్వారా తెలుస్తోంది.

సరిహద్దురాష్ట్రం పాకిస్థాన్‌లో చేరడానికే నిశ్చయిస్తే సరిహద్దురక్షణ వ్యయాన్నికూడా పాకిస్థానే భరించవలసివస్తుంది. ఇండియా యూనియన్‌కు మిలిటరీ స్టోర్సులో అధికభాగం వచ్చినప్పటికీ సైనికుల సంఖ్యమాత్రం తక్కువకావచ్చు. ఇప్పుడు లండనులో ఉన్న భారతసైనికోద్యోగులందరూ మతం కారణంగా అధినివేశ రక్షణసైన్యాలు రెంటికీ సైనికవ్యయం ఏర్పడడం తప్పదని ఏకాభిప్రాయం కలిగివున్నారు.

ప్రొ॥ సారాన్‌సేన్ భావన

'సైన్య విభజనవల్ల భావిభారత రక్షణ ఏమాత్రమూ బెబ్బతినదు' అని లండను ఆర్థిక పాఠశాల ఇండియా సొసైటీవారి సభకు అధ్యక్షత వహించిన ప్రొఫెసర్ సారాన్ సేన్ అన్నాడు. ఆయన ఇంకా ఇలాఅన్నాడు. "నేటి యుద్ధ తంత్ర సూత్రాలను బట్టి ఏ పరిస్థితిలోనైనా రక్షణ సన్నాహాలు దేశాంతర్భాగాల్లో విరివిగా చేయాలి. వీస్, యమునా నదీ తీరాలలో సైన్యాలు ఉంటాయి. అరావతీ హిమాలయ పర్వతాల నడుమ నున్నలోయే పునః ప్రతిఘటనకు ప్రధాన కేంద్రం అవుతుంది. ఈ రోజుల్లో డ్యురాండ్ రక్షణశ్రేణి రక్షణ కలయ బాహ్య పరిధికంటె ఎక్కువ కావడానికి వీల్లేదు. ఎల్లాగైనా యూరపులో పోలండ్, బెల్జియంల మాదిరిగా పశ్చిమ పంజాబే ముఖ్యయుద్ధ రంగం అవుతుంది.

ఈ పరిస్థితులలో ఎవరుస్థానాలు ప్రజలూ సరిహద్దుప్రజలూ ఎవరూ రావడానికి సాహసించే ఏ క్రమశిక్షణైనా ఎరుతోనో నిలిపేటట్లు కొట్టాడాలి ధ్రువీకరణలను కొయ్యవలసి ఇండియాలో ప్రభుత్వం అవలంబించవలసిమార్గం."

సరిహద్దు పఠాన్లను చీలదీయడం భావ్యంకాదని గాంధిజీ హెచ్చరిక

పాకిస్థాన్‌లో ఎందుకు చేరవలెనో వారికి జిన్నా నచ్చచెప్పవలెనని హితవు

న్యూఢిల్లీ, జూన్ 11: గాంధిమహాత్ముడు నేటి ప్రార్థన సమావేశంలో ఉపన్యసిస్తూ, సరిహద్దు రాష్ట్రంలో రెఫరెండం పెట్టి పఠాన్లను రెండుపార్టీలుగా చీలదియ్యడం ఏమాత్రమూ సంభావ్యం కాదని అన్నాడు.

"జిన్నాగారు సరిహద్దురాష్ట్రమంత్రులను, ఖాన్ అబ్దుల్ గఫర్‌ఖాన్‌గారినీ, ఆయన అనుచరులైన బుద్ధిమత్తార్గలను ముఖాముఖిగా కలుసుకొని, పాకిస్థాన్‌లో వారు చేరవలెనని తాను ఎందుకు వాంఛిస్తున్నదీ ఆయన తేటతెల్లంగా వారికి బోధపరచాలని సూచించగోరుతున్నాను. జిన్నాగారు తెలిపేషరతులు ఆకర్షకంగా ఉన్నట్లయితే, నా సరిహద్దు రాష్ట్ర మిత్రులకు పాకిస్థాన్‌లో నిస్సంకోచంగా చేరిపోవలసిందని నా అంతట నేనే సలహా ఇవ్వడానికి సంసిద్ధంగా ఉన్నాను. పఠాన్లలో పఠాన్లకు తగవులు రాకుండా చేసి, ముస్లిం అధికసంఖ్యాక రాష్ట్రాల ఫెడరేషన్‌లో పఠానిస్తాన్‌ను చెక్కచెదరకుండా నిలుపుకోవాలంటే ఇది ఒక్కటే సవ్యమైన మార్గం."

ఉపన్యాస ప్రారంభంలో, గాంధీ మహాత్ముడు తనకు బెంగాలునుంచి ఇటీవలవచ్చిన ఒక ఉత్తరం గురించి ప్రస్తావించాడు "లేఖకుడు పట్టలేని కోపంలో ఆ ఉత్తరం వ్రాశాడు. తాత్కాలికోన్మాదమే క్రోధం అని ఇంగ్లీషులో ఒకసామెత ఉన్నది. ఈసామెత అక్షరాలా నిజమని నా విశ్వాసం. ఐక్యబెంగాలుకు అనుకూలంగా వోట్లు సంపాదించడంకోసం డబ్బు రెండు చేతులా గుప్పుతున్నారన్న బదంతిని పురస్కరించుకొని నేను ఇటీవల ప్రార్థన సమావేశంలో అన్నమాటలు లేఖకునికి ఆక్షేపణీకోన్మాదంలో ముంచుకులవలె నాటుకున్నవి. ఈ బదంతి సత్యాపద్ధమనీ, మూర్ఖులెవరో కార్పణ్యంవల్ల కృష్టించిందనీ, కేవలం నిరాధారమైనవార్త అనీ, నిజంగా విశ్వాసపాత్రులైన ఆప్తులే నాకీ వార్త తెల్పి ఉన్నప్పటికీ, నేనీ బదంతిని నమ్మి ఉండకూడదనీ, నా బాధ్యతను నేను గుర్తెరగాలనీ, ఆ ఉత్తరంలో నన్ను లేఖకుడు దూషించాడు. ఉత్తరంలో ఉతడు నన్ను ఏవిధంగా దుయ్యబట్టిందీ బైటపెట్టాలనే ఉద్దేశ్యం నాకులేదు. కేవలం నా మిత్రులకేగాక, నన్ను తమ శత్రువుగా పరిగణించేవారెవరైనా ఉంటే వారికికూడా దీనివల్ల కొంతే మేలు కలగవచ్చునని ఈ ఉద్దేశంతోనే అసలు ఈప్రశంస తీసుకొన్నవన్నాను. అవినీతికే దురాచారాలకు మద్దతు చేస్తున్నానని నామీదకూడా ఒక ఆరోపణ బయలుదేరి ఉండడంచేతనే,

(8 వ పేజీ చూడుడు)

పంజాబు విభజన

జూన్ 23-న రాష్ట్రశాసన సభ సమావేశం

లాహోర్, జూన్ 11: రాష్ట్రవిభజనను నిర్ణయించేందుకు పంజాబు శాసనసభ 23 వ తేదీన సమావేశమౌతుంది. రెండు వర్గాల సమష్టి సమావేశానికి స్పీకర్ ఎస్. పి. సింగు అధ్యక్షత వహిస్తాడు. విడిగా జరిగే సమావేశాలకు ఎస్. పి. సింగు పనిమటి పంజాబు వర్గానికీ, సర్దార్ కపూర్ సింగు (డిప్యూటీ స్పీకర్) తూర్పువర్గానికీ అధ్యక్షత వహిస్తారు. ఈ రెండు పంజాబు ఎసెంబ్లీ కాంగ్రెసుపార్టీ సమావేశమైంది. 22 వ తేదీన సభను ఏర్పరచటానికి నిశ్చయించింది. దానికి పంథ్ పార్టీసభ్యులను, లీగుకు చెందని ముస్లిం సభ్యులనూ ఆహ్వానిస్తారు. (యు. ప్రె.)

మంగోలియన్ల దండయాత్ర: రష్యాకు చైనాప్రభుత్వ అధిక్షేపణ

నాంకింగ్, జూన్ 11: "సింకియాంగ్ సమస్య కేవలం జాతి వైరాలతో వచ్చింది కాదు. అది చైనా రష్యాలకు సంబంధించిన పెద్ద సమస్యలలో ఒకటి. సింకియాంగ్‌ను కబళించాలనే రష్యను ఈ ఆందోళనంతా చేస్తున్నారు. చైనాలోనుంచి రష్యన్లను వెంటనే తరిమివేయాలి," అని జనరల్ టూ ఉన్నత ప్రభుత్వాధికారులకు పంపిన రిపోర్టులో వ్రాశాడని ఈవెనింగ్ న్యూస్ తెలియజేస్తోంది.

ఈయన జూన్ తొమ్మిదవ తేదీన నాంకింగ్ విడిచి సింకియాంగ్‌కు బయలుదేరారు.

పైటషాన్ దగ్గర ఇంకా పోరాటం సాగుతూనే ఉన్నదనీ, సోవియట్ గుర్తులు గల విమానాలు చైనావారి ప్రాంతాలమీద ఇంకా అగ్నివర్షం కురిపిస్తూనే ఉన్నాయనీ అధికారకేంద్రవార్తా సంస్థ ప్రకటిస్తోంది

రాయబారికి వర్తమానం

రష్యా ప్రభుత్వానికీ బ్రిటిష్ మంగోలియన్, ప్రభుత్వానికీ సింకియాంగ్ దండయాత్ర విషయమై ఆక్షేపణ తెలుపవలసిందిగా చైనా ప్రభుత్వం మాస్కోలో ఉన్న తమరాయబారిని ఆదేశించింది.

"ఇది కేవలం సరిహద్దులో జరుగుతూ ఉండే సంఘటన వంటిదికాదు. సింకియాంగ్ బ్రిటిష్ మంగోలియన్ సరిహద్దుకు చాలాదూరంలో ఉన్న పైటషాన్, లోకి మంగోలియన్ సైన్యాలు ప్రవేశించడం మేము సహించం" అని చైనా మంత్రివర్గంలో సమాచార శాఖాధ్యక్షుడు డాక్టరు హూంగ్ యువాన్, పత్రికా ప్రతినిధులతో అన్నాడు.

నాంకింగ్, పాంగ్ పై పట్టణాలనుండి వచ్చే వార్తాపత్రికలన్నీ సింకియాంగ్ దండయాత్రను పెద్ద పెద్ద శీర్షికలతో ప్రకటిస్తున్నాయి. పీస్ అనే చైనా సైన్యాల దినపత్రిక సోవియట్ విమానాలు ఈ యుద్ధంలో పాల్గొనడం చైనా రష్యాల మైత్రి ఒడంబడికను భగ్నంచెయ్యడమే నని వ్రాస్తోంది.

మూక్డెన్ సంఘర్షణవంటిదే

ఆ పత్రిక జపానువారు మంచూరియా ఆక్రమణకు పూనుకున్న సందర్భంలో ఏర్పడిన మూక్డన్ సంఘటనవంటి తీవ్ర పరిస్థితిని చైనావారు ఎదుర్కోవలసి ఉన్నదనీ, చైనా రాష్ట్రాల జాతీయైక్యతను సంరక్షించుకునేందుకు దేశీయులందరూ ఏకంకావాలనీ ఉద్బోధించింది.

సింకియాంగ్ దండయాత్ర విషయమై చైనానుండి అమెరికా ప్రభుత్వానికి అధికారవార్తలు ఇంతవరకూ అందనట్లు తెలస్తోంది.

అల్లామా మష్రికి అరెస్టు: విడుదల

ఖాక్సార్ నాయకుడి పూచీ

న్యూఢిల్లీ, జూన్ 11: ఢిల్లీ పోలీసువారు యీ సాయంత్రము ఖాక్సార్ నాయకుడు అల్లమామష్రికీ అరెస్టుచేసి తరువాత వదలిపెట్టినారు.

శాంతిభంగము కలగచేయడానికి ఉద్యమాన్ని తలపెట్టడము తన మతముకాదని ఖాక్సారు నాయకుడు అల్లమామష్రికి అధికారులకు వాగ్దానము చేసినాడు. ఈవిధముగా ఆయన పూచీపడ్డందువల్ల నిన్నటి దినము అరెస్టుచేసిన ఖాక్సార్లను అనేకమందిని యీరోజున అధికారులు విడుదల చేసినారు. అయితే సోమవారము నాడు దౌర్జన్యము సాగించినందుకు అరెస్టుచేసిన వారిని మాత్రము విడుదలచేయలేదు. మొత్తము నిన్ననూ మొన్ననూ అరెస్టు చేసిన ఖాక్సార్లను వందమందిని విడుదల చేసినారు.

బొంబాయి, జూన్ 11: బుధవారము ఒక బాకుపోటుకేసు జరిగింది. ఈ సందర్భములో పదహారుమందిని అరెస్టు చేసినారు. అల్లరిఅయిన ప్రదేశములో కర్ఫ్యూను అమలు పరిచినారు.

ఒరిజినల్ బిరాబిరాకు పట్టువస్త్రములు
REGISTERED TRADE MARK
గంగోసు వజ్రములలో అత్యుత్తమ వజ్రములు & యాళిస్టార్ వారు.
మీ దేగనాదనుట్టి & శ్రీ శ్రీ & సగలాంత్రములు
వజ్రబాదరువదా - తిరుచినాపల్లి.

నేటి పంచాంగం

సర్వజిత్ సం॥ జ్యేష్ఠ బ॥ నవమి 1947 సం॥జూలై 13 శుక్రవారం

సూ॥ నవమి సా॥4 49 ఉ॥ సా॥5-6 వర్జ్యం తె॥ 5 గం॥

బ॥ దశమి జూలై 14 శనివారం

శ॥ దశమి సా॥ 5 రే॥ సా॥ 5 4 శే॥ వర్జ్యం 6-41 తె॥

ఆంధ్రపత్రిక

సంపాదకులు సం॥ జ్యేష్ఠ బ॥ నవమి శుక్రవారము

రష్యా విదేశాంగ విధానం

సోవియట్ విదేశాంగ విధానము ఇటీవల ఒకరీతి పరిణామమును పొందినది. ప్రధాని జనరలిస్సిమో స్టాలిన్, విదేశాంగ మంత్రి మూలటాఫ్ ముగ్గురు ఉన్నతోద్యోగులు ప్రకటనలనుబట్టి ప్రభుత్వ విదేశాంగవిధానమును గ్రహించుట సాధ్యముగాకున్నది. వారి ప్రకటనలకును, నిత్య వ్యవహారములకును బొత్తిగ సంబంధమే లేదని చెప్పవచ్చును. బాల్టికురాజ్యాలపై యాధిపత్యమును సంపాదించుటతో తృప్తి చెందక బాల్కన్ రాజ్యములతమ అదుపులో నుంచుకొనుటకు సోవియట్ ప్రభుత్వమిప్పుడు ప్రయత్నము చేయుచున్నది. యుగస్లావియా, బల్గేరియా లలో తన ప్రాపకమును ఆప్రభుత్వముల సోవియట్ అనుకూల విధానమును హంగరీ, రుమేనియా, గ్రీస్ దేశములపై ఆధిపత్యమును సంపాదించుకొనుటకు రష్యా తీవ్రముగ కృషిచేయుచున్నది.

గతవారము హంగరీ ప్రభుత్వ పదచ్యుతికి పనిచేసి, నాడే మంత్రి వర్గమును, తొలగించి, కమ్యూనిస్టు మంత్రివర్గమును నెలకొల్పినది. ఈవిషయమై బ్రిటిషు అమెరికను ప్రభుత్వములు అభ్యంతరపింపగ, సోవియట్ విదేశాంగమంత్రి మూలటాఫ్ హంగరీ వ్యవహారము లందు బ్రిటనే జోక్యము కలిగించుకొనుచున్నదని ఎదురు అభియోగము చేసెను. ఇదేవిధముగ బల్గేరియాలో ప్రభుత్వ ప్రతికూలపక్ష నాయకుని అరెస్టు చేయించెను. ఈ ప్రకారముగనే రష్యాస్వాధీనంలో రుమేనియాలో కూడ జోక్యము కలిగించుకొనవచ్చునని బ్రిటిషు విదేశాంగ శాఖ ప్రముఖులు నాలుగు రోజుల క్రితము హెచ్చరించిరి. ఈ రష్యా విస్తరణ అమెరికా, బ్రిటనులకే గాక, ఇతర చిన్నరాజ్యములకు కూడ ఆందోళనకరమైనది.

తూర్పు యూరపు రాజ్యములలో ఈ విధముగ ప్రమేయము కలిగించుకొనుచు తమకనుకూలమైన ప్రభుత్వముల నెలకొల్పుటకు ప్రయత్నించును, అదే సమయమున ప్రాచ్యఖండమున చైనాపై సాయుధచర్యల ప్రోత్సహించుచున్నది. సోవియట్ విమానముల రక్షణక్రింద వెలువలి మంగోలియా సేనలు చైనాలోని నింగ్యాంగ్ రాష్ట్రమ్పై దండయాత్ర ప్రారంభించినవి. మంగోలియన్ సేనలు చైనా భూభాగములో దాదాపు రెండువందల మైళ్లు ముందుకు సాగినట్లు నిన్నటి వార్తలు తెలుపుచున్నవి.

ఈ దురాక్రమణకు గల కారణము లేమో ఇప్పటివరకు బహిరంగము కాలేదు. దండయాత్ర ప్రారంభమైన వారములోనే జులై నెలకు ఇందుకు సంబంధించిన వార్తలే వచ్చియుండలేదు. 1945 వ సంవత్సరములో ప్రస్తుతము దండయాత్ర జరిపిన మంగోలియా విషయమై చైనా, రష్యా ప్రభుత్వములకు ఒడంబడిక జరిగెను చైనా వెలుపలియగు మంగోలియా స్వాతంత్ర్యమును ఈ ఒడంబడిక ద్వారా గుర్తించెను. ఆ స్వాతంత్ర్యమును గౌరవించుటకు రష్యా ఒడంబడినది. ఆ సందర్భమునే రష్యా, చైనా ప్రభుత్వముల పరస్పర సహకార, మైత్రి ఒడంబడిక కూడ జరిగినది. 1945 ఆగస్టు 24 వ తేదీన చుంగ్‌కింగు ప్రభుత్వము, 25 వ తేదీన మాస్కోప్రభుత్వము స్థిరపరచెను. ఆ ఒడంబడిక ప్రకారము ఒక దేశము మరొక దేశ, స్వాతంత్ర్య ప్రాదేశిక హక్కులను గౌరవించుటకును, ఒకదేశ వ్యవహారములలో మరొక దేశము ప్రవేశము కలిగించుకొనకుండుటకును చైనా, రష్యా ప్రభుత్వములు అంగీకరించినవి. కాని రష్యా ప్రభుత్వము మంగోలియా సేనలకు వైమానిక రక్షణ నొసగి ఈ ఒడంబడిక మరతులకు విరుద్ధముగ ప్రవర్తించెను.

మంగోలియా సేనల దురాక్రమణకు గురియైన సింకియాంగ్ రాష్ట్రము పేరుకుమాత్రము చైనా ప్రభుత్వ అధికారములో నున్నది. కాని 1943 వరకు ఈ రాష్ట్రములో రష్యా సేనలు ఉండినవి. ఆ సంవత్సరము చైనా, రష్యా ప్రభుత్వములకు జరిగిన ఒడంబడికననుసరించి సోవియట్ సేనల ఉపసంహారము జరిగెను. మరునాటి సంవత్సరము చుంగుకింగు సేనలు సింకియాంగు రాష్ట్రంలో ఉన్న కాజాక్ సోవియటు రిపబ్లికు పౌరుల మంగోలియాలోనికి తరిమివేసినవి. ఆసందర్భమున చైనా సేనలు మంగోలియా గ్రామములపై వైమానికదాడి జరిపినవని మంగోలియా ప్రభుత్వము అభిప్రాయపడి చెను మంగోలియా ప్రభుత్వము ప్రథమమునుండి, రష్యాకు అనుకూలమైన విధానమునే అనుసరించుచుండెను. 1936 వ సంవత్సరము మార్చి 12 వ తేదీన ఉభయదేశములకు ఒడంబడిక జరిగెను. ఆ ఒడంబడికను అనుసరించియే రష్యా తమకు సహాయము చేసినట్లు మంగోలియా ప్రభుత్వము ప్రకటింపవచ్చును. కాని అట్టి ఒడంబడిక చైనా - రష్యాలకూ గలదు అయినను రష్యా చైనాపై దండయాత్ర జరుపు మంగోలియాకు సహాయము చేసినది.

ఈ పరిస్థితులలో రష్యా సైదేశిక విధానము దురవగాహముగ నున్నదని చెప్పవలెను. చైనా ఆంతరంగిక వ్యవహారములలో ఇరుగుపొరుగు ఎక్కువజోక్యము కలిగించుకొనుననుటకిది సూచిక కావచ్చును. చుంగుకింగు ప్రభుత్వము బ్రిటను అమెరికాల అదుపులో నుండుట సంభవించిన నాడు రష్యా యునాకా ప్రభుత్వమును నుర్తింపవచ్చును. చైనా మరొక స్పెయినుగ మారిపోవచ్చును.

భాషా ప్రయుక్త రాష్ట్ర సమస్య

పరిశీలనకు ప్రత్యేకసంఘ నియామకం

న్యూఢిల్లీ, జూలై 21: రాజ్యాంగపరిషత్తు తాత్కాలిక యూనియన్ రాజ్యాంగవిధాన కమిటీవారున్నూ రాష్ట్రీయ రాజ్యాంగ విధాన కమిటీవారున్నూ కలసి జాయంటుగా భాషాప్రయుక్తరాష్ట్ర నిర్మాణ విషయము ఆలోచించేటందుకు ఒక ఉపసంఘాన్ని యీ రోజున నియమించినారు. ఈ ఉపసంఘములో యీ దిగువవారు సభ్యులని తెలుస్తూ ఉంది (1) డాక్టరు పట్టాభి సీతారామయ్య, (2) శంకరరావుదేవు, (3) డా॥ బి. ఆర్. అంబేద్కార్, (4) వి. ఎన్. గోపాస్వామి అయ్యంగారు, (5) పి. జి. ఫేస్, (6) కె. యం. మున్షి, (7) డా॥ పి. సుబ్బరాయన్, (8) డా॥ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ (9) పి. గోవిందమీనన్, (10) ఆర్. ఆర్ దివాకరు, (11) ఎన్ నాగప్ప, (12) బ్రిజలాల్ బియాని.

కాంగ్రెస్ ఆక్షేపణ

(1 వ పేజీ తరువాయి)

యము జూలై 8-వ తేదీన వెలువడినదో ఆ ప్రసంగమే స్పష్టపరిచింది. ఐనప్పటికీ రేపు జరుగబోతున్న ఏ. ఐ. సి. సి. సమావేశం ఏవిధంగా నిర్ణయిస్తుందనే అంశం ముసిలీగ్ భవిష్యత్కరణపైనే ఆధారపడి వుంటుందనుకూడ అని కూడా కాంగ్రెస్ నాయకులు స్పష్టాయికి ఖండితంగా చెప్పినట్లు తెలుస్తున్నది.

"డాన్" సంపాదకీయ వ్యాసము

న్యూఢిల్లీ, జూలై 11: సార్వభౌమునిప్రభుత్వమువారి పథకముమీద యావద్భారత ముస్లిములీగు కార్యనిర్వాహక సంఘము తీవ్రవ్యతిరేకతతో చేసిన నిర్ణయాన్ని గురించి ముస్లిములీగువారి పత్రిక "డాన్" సంపాదకీయవ్యాసము వ్రాసింది.

భారతదేశ రాజకీయపోరాటము శాంతియుతముగా ఫలించేటందుకుగాను ముస్లిములీగువారు ఈ పథకాన్ని రాజీగా అంగీకరిస్తూ ఈ తీర్మానము చేసినారు. సార్వభౌమ ప్రభుత్వ పథకము ప్రకారము ఏర్పడే పాకిస్థాన్ యథార్థము అయిన పాకిస్థాన్ కాదు. పాకిస్థాన్ తలలేనిది అవుతూఉంది. అంగీకరించతగినది కాదు. కాని ఇప్పటికే రక్తపాతము ఎక్కువయిపోయింది. కాలము వృథాఅయిపోతూఉంది. వివాదము వృద్ధి అవుతూఉంది. భారతదేశశాంతియున్నూ ప్రపంచశాంతియున్నూ క్లిష్టదశలో ఉంది.

ఈ పథకాన్ని మొత్తముమీద ఆలోచించవలెను. సమూలముగా అంగీకరించడము కానీ నిరాకరించడము కానీ జరగవలెను. పాక్షికముగా అంగీకరించడము కానీ పాక్షికముగా నిరాకరించడము కానీ తేడు. ఈ పథకములో ముస్లిములీగువారు కానీ కాంగ్రెసువారు కానీ ఆమోదించ వలసినదేమీ లేదు.

బ్రిటీషు మంత్రివర్గ పథకాన్ని కొన్ని మరతులతో కాంగ్రెసువారు అంగీకరించినారు. అందులకే అది విఫలము అయిపోయింది. కాబట్టి ఈ పథకాన్ని సమూలముగా అంగీకరించడ మంగాని తోసివేయడము కానీ చేయకూడని కోరికము సంచిపని అవుతుంది. తప్పని సరికూడా అయింది. ఈ పద్ధతితో దీనిని ముస్లిములీగు కవ్వించి ఎగుట ఉంచడము అయింది. కొద్దిరోజులు అయిన తరువాత ఆ యావద్భారత కాంగ్రెసు కమిటీవారు ఈ పథకమును బట్టి మన జాతీకలిగే నష్టాలకన్నా లాభాలే ఎక్కువా అని సూటిగా ప్రశ్నించవచ్చును. ఆ ప్రశ్నకు అవునుఆనో కాదుఆనో సూటిగా సమాధానము చెప్పవలసి ఉంటుంది. ఈ విధముగా ఆ సంపాదకీయ వ్యాసం యీ విధంగా ముగించింది.

"ముస్లిం జాతి అన్ని నష్టాలకున్నూ ఒడబడి మన్నించింది అని అనుకోరాదు. ముస్లిముల పోరాటము పరిపూర్ణముగా అయిపోలేదు. ఈ పథకపు చట్టములో ఉన్న లోపాలను అన్నవానికీ ఈ పథకములో నిరూపణము అయిన పద్ధతులను అనుసరించుగా పనులు చేయడానికి ప్రయత్నాలు సాగించవలెను. ఇతరవిషయాన్నూ కాయితపు పత్రములకు లక్ష్యంకొద్దీ సేవ కావలసివచ్చింది. ఇప్పుడు మరొకరకము అయినపనే ఆయన కావలసిఉంది. అత్యుత్కర్షకు గురి అయిన వ్యవహార నిపుణుడు కొద్ది మంది ఆయనకు కావలెను. ఈ రకమైన పనులలో ఆయన ఇకముందు మిత్రులలోనూ మిత్రులలోనూ దూరత్వము చేయవలసి ఉంది.

వాషింగ్టన్, జూలై 12: భూకక్ష్యకు సరిగా జులై నెలలో 12000 టన్నుల బరువు గల ఉపగ్రహము, 8,000 టన్నుల సరుకులు, 17000 టన్నుల ధాన్యము ఎక్కించవచ్చునని అమెరికా వ్యవసాయశాఖ ప్రకటించింది. ఈ సరుకులన్నీ కొనటం అనేవి ఓట్లకోసం చేస్తున్నారు.

ఆంధ్రవిశ్వవిద్యాలయం

స్కూల్ ఫైనల్ పరీక్షా ఫలితాలు

చెన్నపురి, జూలై 12: గత మార్చిలో జరిగిన స్కూల్ ఫైనల్ పరీక్షలో ఈ క్రింది రిజిస్టర్ నెంబర్లుగల విద్యార్థులు కృతార్థులైనారు.

నూరంగి హైస్కూలు ఇచ్ఛాపురం: 5742 48 53 58-60 62 66 67 70 78 79 80 83 84 88 90-92 94 95.

శ్రీ గాజా హైస్కూలు మందసా: 5812 14 15.

బోర్డు హైస్కూలు టెక్కలి: 5824 25 27 నుండి 32 37 38 40 నుండి 43 45 47 48 51.

మున్సిపల్ హైస్కూల్ చిత్కాకోల్: 5853 62 71 75 82 83 85 నుండి 87 91 93 94 900 2 3 5 6 8 9 13 14 20 నుండి 22 24 27 29 నుండి 32 35 40 నుండి 44 51 55 56 58 59 61 63 65 67 నుండి 70 73 నుండి 76 78 80 81 92 93 నుండి 95 6000 1 4 నుండి 6 8 నుండి 13 15 16 18 20 22 23 25 27 29 33.

బోర్డు హైస్కూల్ పాలకొండ: 6034 37 నుండి 41 43 నుండి 51 53 నుండి 61 63 నుండి 66 68 నుండి 74.

బోర్డు హైస్కూలు, నరసన్నపేట: 6075 84 నుండి 84 87 నుండి 95 97 నుండి 105.

బోర్డు హైస్కూలు, పార్వతీపురము: 6111 14 15 17 నుండి 23 25 నుండి 28 30 నుండి 36 38 నుండి 57 60 నుండి 62.

సంస్థానము హైస్కూలు, బొబ్బిలి: 6138 69 73 76 84 86 నుండి 92 95 96 99 204 నుండి 6 8 10 13 14 16 17 19 20 22 24 నుండి 27 31 నుండి 35 39 43 45 నుండి 48.

మహారాజా కాలేజి హైస్కూలు, విజయనగరం: 6257 63 68 69 71 78 79 82 315 15 21 23 24 నుండి 26 32 34 35 37 38 40 42 నుండి 45 47 నుండి 49 55 58 61 62 65 67 70 73 74 77 నుండి 79 93 97 99 400 3 5 6 8 24 27 32 35 39 41 45 46 47 51 54 56 78 74 75 78 83 506 9 11 12 14 19 23 25 26 34 35 41 42 44 45 47 నుండి 49 53 55 59 నుండి 61 64 నుండి 71 75 78 నుండి 82 84 నుండి 87 90 నుండి 94 96 నుండి 98 600 3 5 6 8 నుండి 10 12 14 నుండి 18 28 29 31 33 నుండి 36 38 41 43.

మునిసిపల్ హైస్కూలు విజయనగరము: 6344 51 52 54 66 70 79 81 83 84 85 88 89 91 93 94 95 నుండి 99 703 04 05 07 12 17 24 25 28 29 33 35 39 నుండి 44 47 51 నుండి 53 55 నుండి 57 59 నుండి 64 66 నుండి 68 71 72 74 నుండి 79 81.

మునిసిపల్ హైస్కూలు బిమ్లీపటాము: 6783 84 86 87 89 నుండి 94 96 నుండి 98

మిషన్ ఎ. వి. ఎస్, కాలేజి హైస్కూలు విశాఖపట్నము: 6800 05 06 08 11 18 28 34 నుండి 36 38 నుండి 43 45 నుండి 50 52 54 నుండి 58 61 63 64 66 73 75 77 78 81 85 నుండి 92 95 96 98 నుండి 900 02 03 05 07 08 10 నుండి 13 15 17 18 20 22 నుండి 29 31 32 35 37 నుండి 39 42 నుండి 45 48 నుండి 50 52 నుండి 54.

సి. బి. యార్. హైస్కూలు విశాఖపట్నం: 6956 66 78 80 నుండి 83 85 86 89 92 నుండి 95 99 7002 04 నుండి 06 08 10 13 18 32 34 35 38 39 42 47 నుండి 49 51 52 55 59 63 65 67 68 మరియు 75.

క్వీన్ మేరీ హైస్కూలు విశాఖపట్నం: 7078 79 81 82 84 నుండి 88 92 నుండి 94 96 నుండి 98 100 03 మరియు 5.

బోర్డు హైస్కూలు చోడవరం: 7111 12 15 నుండి 17 19 20 23 25 నుండి 34 36 40 41 42 44 45 47 నుండి 53 మరియు 55.

మునిసిపల్ హైస్కూలు అనకాపల్లి: 7178 79 ఎ 67 69 75 నుండి 78 84 నుండి 91 93 నుండి 95 98 200 2 4 5 10 13 నుండి 16 24 28 31 34 38 40 46 నుండి 48 51 54 మరియు 55.

బోర్డుహైస్కూలు ఎలమంచిలి: 7257 59 63 నుండి 67 69 నుండి 80 83 నుండి 85 87 88 92 నుండి 94 300 నుండి 5 9 నుండి 12 14 15 17 మరియు 18

సన్నపట్నం బోర్డు హైస్కూలు: 7321 28 30 31 34 35 37 39 40 44 46 48.

సాలూరు బోర్డు హైస్కూలు: 7355 నుండి 57 60 నుండి 73 75 నుండి 78.

పార్వతీపురం బోర్డు హైస్కూలు: 7379 81 83 85 86 89 10908 98 నుండి 401.

భద్రాచలం బోర్డు హైస్కూలు: 7409 11 నుండి 18 20 నుండి 22 25.

మునిసిపల్ హైస్కూలు: 7427 30 31 34 36 39 40 42 నుండి 44 47 నుండి 50 53 56 58 నుండి 60 62 నుండి 64 66 67 69.

పిఠాపురం ఆర్. ఆర్. బి హైస్కూలు: 7474 76 80 నుండి 82 84 నుండి 86 88 89 91 నుండి 93 95 96 98 నుండి 500 4 6 9 13 నుండి 16 20 నుండి 27 30 నుండి 32 34 నుండి 51 53 నుండి 56 58 నుండి 62 64 నుండి 69 71 నుండి 75.

యు. ఎల్. సి. హైస్కూలు పెద్దాపురం: 7578 నుండి 80 82 83 85 నుండి 93 95 97 99 నుండి 602 4 నుండి 16 18 20 22 నుండి 34 36 నుండి 40 42 43 45 నుండి 48 50 52 54 నుండి 58 60 నుండి 63.

బోర్డ్ హైస్కూలు సామర్లకోట: 7635 74 87 90 91 93 నుండి 98 700 నుండి 3 5 7 నుండి 11 14 నుండి 16 18 20 22 23 25 నుండి 29 31 33 నుండి 36.

పి. ఆర్. కాలేజియట్ స్కూలు కాకినాడ: 7737 41 నుండి 44 46 51 56 80 82 నుండి 84 87 92 900 4 నుండి 10 12 13 17 నుండి 19 28 30 33 35 39 40 47 48 51 నుండి 54 57 నుండి 61 63 64 66 67 72 నుండి 76 79 81 84 నుండి 86 89 91 94 నుండి 900 2 3 5 నుండి 9 11 నుండి 17 22 24 నుండి 26 28 30 31 33 35 40 45 నుండి 51 53 నుండి 56 58 60 61 63 67 70 71 73 75 76 78 79 82 నుండి 83 93 97 8000 నుండి 4 6 8 నుండి 13 17 19 24 నుండి 27 31 నుండి 34 38 40 నుండి 44 47 నుండి 50 52 నుండి 56 62 నుండి 66 68 నుండి 73 75 నుండి 79 81 నుండి 103 5 నుండి 9 11 నుండి 22 24 నుండి 29 32 నుండి 37 40 నుండి 43 45 నుండి 54.

మహారాజా కాలేజి హైస్కూలు కాకినాడ 8159 నుండి 60 74 76 89 నుండి 91 93 97 99 నుండి 203 5 నుండి 11 13 నుండి 15 17 19 21 నుండి 29 32 నుండి 36 38 40 నుండి 42 44 నుండి 46 48 నుండి 52 55 నుండి 59 61 62 65 66 70 నుండి 73 78 నుండి 82 84 నుండి 93 95 96 800 నుండి 4 6 నుండి 18.

నేషనల్ బోర్డు హైస్కూలు రామచంద్రపురం: 8821 25 28 33 35 36 38 45 49 60 65 69 నుండి 76 79 84 నుండి 93 88 90 94 నుండి 96 404 5 9 11 12 14 నుండి 18 21 22 24 25 28 30 32 34 36 37 39 44 45 48 54 నుండి 58 59 62 63 65 67 68 70 74 75 80 81 83 85 87 నుండి 89 91 నుండి 93 500 2 5 7 నుండి 9 12 14 16 18 నుండి 20.

గవర్నమెంటు సెకండరీ స్కూలు రాజమండ్రి: 8525 26 29 31 33 34 38 నుండి 40 42 నుండి 45 47 నుండి 50 52 నుండి 58 61 నుండి 63 65 67 69 70 72 74 నుండి 80 82 84 నుండి 87 89 నుండి 91 93 నుండి 95 97 98 600 2 నుండి 6 8

పీఠకేశలింగం తియాసఫికల్ హైస్కూలు రాజమండ్రి: 8612 25 27 32 నుండి 34 37 42 48 49 51 63 66 70 71 73 75 77 79 నుండి 82 84 88 90 నుండి 92 94 96 98 700 2 4 5 7 నుండి 9 11 13 17 19 నుండి 21 23 24 31 నుండి 33 35 నుండి 38 42 నుండి 45 47 నుండి 52 54 నుండి 56 58 నుండి 61 65 68 73 నుండి 75 79 నుండి 85.

మునిసిపల్ హైస్కూలు రాజమండ్రి: 8813 24 31 40 43 నుండి 45 50 52 54 55 58 నుండి 62 67 71 73 75 80 81 84 89 నుండి 91 94 97 నుండి 99 903 5 8 నుండి 10.

గవర్నమెంటు స్త్రీల సెకండరీ స్కూలు రాజమండ్రి: 8917 20 21 24 26 27 30.

యు. ఎల్. సి. ఎం. హైస్కూలు రాజమండ్రి: 8932 నుండి 38 40 41 43 నుండి 48.

బోర్డు హైస్కూలు, కొత్తపేట: 8939 79 నుండి 82 87 89 91 92 98 9001 7 9 14 26 నుండి 28 30 నుండి 32 34 35 38 40.

బోర్డు హైస్కూలు, అమలాపురం: 9046 60 63 64 68 87 91 92 110 20 నుండి 22 23 31 33 34 35 37 40 42 50 51 55 నుండి 59 61 నుండి 63 65 68 71 74 76 82 85 నుండి 90 92 94 95 97 98 215 16 25 28 30 32 34 35 నుండి 40 42 నుండి 47 55 57 61 63 65 67 71 73 75 77.

డి. ఎన్. పెట్టి, డి. వి. రెడ్డి హిందూ హైస్కూల్, పెరూరు: 9278 79 94 95 98 300 1 నుండి 3 6 9 12 19 నుండి 24 28.

బోర్డు హైస్కూలు రాజోలు: 9338 49 54 56 59 64 66 67 71 73 నుండి 75 77 78 79 82 84 85 నుండి 89 97 98 401 నుండి 5 7 నుండి 9 11 12 13 15 19 21 నుండి 26 27 28 31 34 నుండి 39 41.

గవర్నమెంటు హైస్కూలు పోలవరం: 9442 నుండి 48 54 57 నుండి 62.

టౌన్ హైస్కూలు నరసాపురం: 9466 67 70 నుండి 72 74 77 నుండి 80 84 నుండి 89 91 97 99 501 నుండి 3 7 10 నుండి 12 14 18 20 23 27 నుండి 33 42 46 47 57 59 71 77 78 81 83 నుండి 85 89 90 92 నుండి 99 604 నుండి 7 10 నుండి 17 19 నుండి 27 30 నుండి 33

పాలకొల్లు మ్యునిసిపల్ హైస్కూలు: 9648 50 నుండి 53 64 65 68 70 71 73 74 76 79 81 82 84 85 88 89 92 నుండి 94 707 11 12 14 15 17 19 నుండి 23 25 26 29 నుండి 32 34 37 40 నుండి 43

మార్టేరు ఎస్. వి. జి. హైస్కూలు: 9748 49 52 56 61 65 నుండి 72 75 77 81 నుండి 83 85 87 నుండి 89 92 94 నుండి 96 801 3 నుండి 6 8 11 14 15 20

యు. యల్. సి. యం. హైస్కూల్ భీమవరం: 9869 74 75 85 90 92 93 96 నుండి 99 903 నుండి 5 8 10 12 నుండి 14 16 25 27 28 33 36 38 42 43 45 58 63 72 నుండి 74 79 నుండి 81 86 93 95 10000 1 3 7 11 14 నుండి 17 22 23 26.

యస్. టి. వి. జైన్ హైస్కూల్ పెంటపాడు: 10030 32 40 41 51 64 66 67 69 72 74 78 83 84 87 89 97 101 7 10 13 15 16 20 నుండి 22 27 33 38 40 41 43 45 47 నుండి 50 52 54

బోర్డు హైస్కూలు ఉండి: 10163 64 66 74 75 78 81 84 87 89 నుండి 93 200 1 10 నుండి 13 15 18 నుండి 20 22 27.

బోర్డు హైస్కూల్ తణుకు: 10251 61 70 71 75 81 84 86 88 90 నుండి 94 93 98 301 4 7 నుండి 10 12 13 15 16 18 నుండి 21 24 27 నుండి 29 31 34 నుండి 39 41 44 47 53 57 నుండి 61 69 70 73 74 77 80 83 87 91 92 94 95 98 400 1 3 5 6 7 10 11 14 15 17 నుండి 19 21 నుండి 23 25 27 30 నుండి 32 36 నుండి 38 42 46 48 49 51 52 56 నుండి 60.

బోర్డు హైస్కూల్, కొవ్వూరు: 104 1 89 96 93 501 02 08 09 11 నుండి 13 21 22 24 25 28 29 31 32 36 నుండి 38 43 44 47 నుండి 49 51 54 58 నుండి 62 69 73 74.

బోర్డు హైస్కూలు, నిడదవోలు: 10577 81 91 93 నుండి 93 98 నుండి 602 10 11 13 నుండి 17 23 24 26 27 29 31 32 35 37 నుండి 39 43 46 48 51 52 54 నుండి 56 58 నుండి 60 62 63.

మునిసిపల్ హైస్కూలు, ఏలూరు: 10675 79 83 87 96 నుండి 700 06 10 20 22 23 30 నుండి 33 37 39 41 42 44 45 47 నుండి 52 58 59 61 62 64 నుండి 67 70 71 74 76 నుండి 79 81 82 87 నుండి 89 92 94 నుండి 98 300 01 07 08 12 17 18 21 22 24 నుండి 26 29 32 నుండి 35 37 38 40 42 43 46 48 51 52 53 నుండి 58 61 63 65 నుండి 68 72 నుండి 76 78 నుండి 83 85 నుండి 91 95 నుండి 902 05 07 09 10 12 నుండి 23.

సెంట్ థెరేసా గర్ల్స్ హైస్కూలు, ఏలూరు: 10927 29 31 33 36 నుండి 43 45 నుండి 49.

ఎన్. ఆర్. ఆర్. హాయిస్కూలు, నూజివీడు: 10953 57 61 నుండి 64 71 నుండి 73 75 76 79 నుండి 89 91 నుండి 11000 2 4 6 9 10 12 14 15 నుండి 17 19 21 నుండి 23

బోర్డు హాయిస్కూలు, తిరువూరు: 11031 నుండి 33 35.

బోర్డు హాయిస్కూలు, గన్నవరము: 11044 50 52 53 59 నుండి 62 64 65 67 72 నుండి 74 77 78 83 84 87 93 నుండి 95 98 100 1 3 నుండి 8 10.

బోర్డు హైస్కూల్, జగ్గయ్యపేట: 11115 16 27 37 43 44 47.

బోర్డు హైస్కూల్, నందిగామ: 11153 నుండి 63 68 72 77 82 నుండి 85 87 92 95 97 202 నుండి 209 11.

ఎస్. కె. సి. వి. వి. హైస్కూల్, బెజవాడ: 112 5 34 37 48 55 60 62 64 69 71 73 నుండి 75 80 82 83 నుండి 85 90 92 94 312 16 17 19 21 24 25 29 నుండి 31 38 40 41 46 47 55

మున్సిపల్ హాయిస్కూల్ బెజవాడ: 1138 8 81 88 90 430 31 41 48 49 62 65 70 71 77 80 82 నుండి 85 87 నుండి 89 95 97 99 500 4 5 7 16 26 32 33 38 41 43 45 49 51 67 72 74 75 97 99 603 6 11 12 16 18 21 25 28 30 37 నుండి 40 44 45 49 50 52 61 64 68 71 78 80 నుండి 83 85 89 నుండి 91 93 నుండి 95.

గవర్నమెంటు మునిసిపల్ హైస్కూల్ బెజవాడ: 11700 14 16 19 20 24 27 నుండి 37 39 40 43 47 49 51 52 55 59 62 64 నుండి 67 70 71 77 78 81 82 86 92 నుండి 95 97 నుండి 803 5 7 నుండి 11.

డి. డి. గర్ల్స్ హైస్కూలు బెజవాడ: 11813 నుండి 24 26 27.

బోర్డు హైస్కూలు పునాదిపాడు: 11829 35 49 64 68 71 75 79 80 83 92 94 95 901 4 14 18 20 37 43 48 55 58 60 67 నుండి 74 76 నుండి 81 83 89 నుండి 91 95.

బోర్డు హైస్కూల్ నుజివీడు: 11993 94 12000 8 నుండి 11 13 17 నుండి 20 22 24 29 32 33 35 37 39 నుండి 41 43 51 57 60 61 64 నుండి 67 70 72 74 75 81 83 87 88 91 94 100 3 5 నుండి 7 13 18 21 40 43 58 62 74 85 నుండి 87 89 90 92 96 97 200 5 నుండి 10 15 17 18 2021 25 నుండి 29 3234 38 40 నుండి 42 46 47 50 53 55 నుండి 32 70 72 74 నుండి 76.

బర్మా నూత్న రాజ్యాంగం

చిన్ జాతి నాయకుడి సవరణలు

రంగూన్, జూలై 11: బర్మా తాత్కాలిక ప్రభుత్వంలో పరిహార్దు వ్యవహారాల డిప్యూటీ కౌన్సిలర్‌గా ఉద్యోగం స్వీకరించిన చిన్ జాతి నాయకుడు ఉమ్‌లోహ్, పరిపన్తువారు ఆలోచిస్తున్న బర్మా రాజ్యాంగ ముసాయిదాకు పరిహార్దు ప్రాంతాల ప్రతినిధులు అనేక సవరణలు ప్రతిపాదించారని తెలియజేస్తున్నాడు. వాటి వివరాలను గూర్చి చెప్పి చదవడానికి ఆయన నిరాకరించాడు గాని, అవి రాజ్యాంగ ముసాయిదా మూల సూత్రాలకు ప్రతిబంధకంగా మాత్రం లేవని సూచించాడు.

ఈ కొండజాతి నాయకుడు పరిహార్దు ప్రజ లందరిలోనూ చాలా భాషలు తెలిసినవాడు. కొండజాతి నాయకులకూ, బర్మా సూత్రులకూ పాంగ్లాంగు దగ్గర జరిగిన సమావేశంలో ఈయన ప్రముఖపాత్ర వహించాడు. ఈయన పరిహార్దు ప్రాంతాల విచారణ సంఘంలోకూడా ఒక సభ్యుడు.

ఈ సందర్భంలో ఆయన ఇంకా ఇలా అన్నాడు:

"విచారణ సంఘంవారి నివేదికకు అనుగుణంగా మనం రాజ్యాంగ పరిషత్తులో చేరాము బర్మా యూనియన్‌లో చేరడానికి పిలవేం రాజ్యాంగాన్ని ఇకముందు మనం ఆమోదించాలి. మన సమస్యల విషయమై పరిహార్దు ప్రతినిధులు, ఫాసిస్టువ్యతిరేక ప్రజానుంచి వారి చర్చలు చేస్తున్నారు. ఈ సమస్యలన్నీ త్వరలో తరగక పోవడంతో సంబంధం లేకుండానే పరిష్కరింపబడతాయని అనుకుంటున్నారు"

లండన్‌కు బర్మామంత్రి ప్రయాణం

రంగూన్, జూలై 11: 'ప్రత్యేక గాయబారం'మీద రేపు లండన్ వెళ్లనున్న యూటిన్ టాట్ రాయిటర్ విలేఖరితో ఇలా అన్నాడు:

"నేను వెంటనే లండన్‌లో బర్మా హైకమీషనర్ ఉద్యోగాన్ని స్వీకరించలేను. కాని బ్రిటిషు ప్రభుత్వానికీ, బర్మా ప్రభుత్వానికీ ఏదోఒక విధమైన అనుబంధం ఏర్పడేటట్లు చూస్తాను."

తర్వాత ఆయన రాజ్యాంగ పరిషత్తు రెండో సమావేశానికి రంగూన్ రాగలనని ఆశిస్తున్నట్లు తెలియజేశాడు.

లండన్‌లో బర్మా హైకమీషనర్ కార్యాలయం నూతన రాజ్యాంగ నిర్మాణానంతరం రాయబార కార్యాలయంగా మార్చివేయబడుతుందని తెలుస్తున్నది.

బి. అండ్. సి. మిల్స్ కార్మికులసమ్మె

చెన్నపురి, జూలై 12: బకింగ్‌హామ్ అండ్ కర్నాటక మిల్లులను యజమానులు మార్చి 11 వ తేదీని మూసివేసిన తరవాత నూలుమరపనులకు కేడుదయం 6-30 గంటలకు తెరిచారు. కాని ఆరుగురు కార్మికులు మాత్రం హాజరైనారు. కార్మికులు వచ్చినా రాకపోయినా మిల్లులను తెరచి ఉంచడానికి యజమానులు నిశ్చయించినట్లు తెలియచేసినారు.

ఎటువంటి లహరం, కల్లోలం సంభవించకుండ పోలీసులు పటిష్టమైన బందోబస్తు చేసిరి. అదనంగా పోలీసుదళాలను, మలబార్ స్పెషల్ పోలీసుదళాలను మిల్లు వ్యాసార్థానికి పోలీసుస్టేషన్ వద్ద నిలుపరించిరి. మిల్లుప్రాంతంలంతా పోలీసులు గస్తీతిరుగుచున్నారు. చెన్నపురి అంతటా 144 వ సెక్షన్ అమలులో ఉన్నది.

సన్నగాత్రి మిల్లువారు, పోలీసులు కలిసి కార్మికులు కృష్ణాండ్రకు పోయి మిల్లులలో చేరవలసిందిగా సాదర కార్మికులకు లేఖలు పంపుటకు పోలీసుదళం ఇవ్వబడిన మిల్లు యజమానులు ప్రకటించిరి.

మిల్లు పని నామమాత్రమే కాబట్టి కార్మికులనుగూర్చి తెలియచేసినంతకుగాను అయిదు నుండి కార్మికులను వెళ్లవలసినదిగా వ్యాపారి పోలీసులు ఆదేశించారు.

92 94 95 901 4 14 18 20 37 43 48 55 58 60 67 నుండి 74 76 నుండి 81 83 89 నుండి 91 95.

బోర్డు హైస్కూల్ నుజివీడు: 11993 94 12000 8 నుండి 11 13 17 నుండి 20 22 24 29 32 33 35 37 39 నుండి 41 43 51 57 60 61 64 నుండి 67 70 72 74 75 81 83 87 88 91 94 100 3 5 నుండి 7 13 18 21 40 43 58 62 74 85 నుండి 87 89 90 92 96 97 200 5 నుండి 10 15 17 18 2021 25 నుండి 29 3234 38 40 నుండి 42 46 47 50 53 55 నుండి 32 70 72 74 నుండి 76.

దొంగవ్యాపార నిర్మూలన

రూపుమాపడానికి వాణిజ్యప్రముఖుల పథకం

రాయబారులకు గాంధీమహాత్ముని వాగ్దానం

న్యూఢిల్లీ, జూలై 11: ఢిల్లీలోని ప్రముఖ వాణిజ్యమండలుల ప్రతినిధులు నేడు గాంధీజీ వద్దకు రాయబారంపల్లి, దేశంలో దొంగవ్యాపారాన్ని రూపుమాపడానికి ప్రభుత్వం అవలంబించదగియున్న నిర్దిష్ట సాధనోపాయాలను సూచిస్తూ తాము తయారు చేసిన ఒక నివేదికను ఆయనకు సమర్పించారు. ప్రభుత్వం కంట్రోలు చేసిన అన్నిరకాల వస్తువులు చిరకాల స్థాపితమైన వాణిజ్యమండలుల ద్వారానూ, వ్యాపార సంస్థల ద్వారానూ పంపకం చేయబడవలెనని వారు ఆ నివేదికలో విజ్ఞప్తిచేశారు. పంపకం ఏ పద్ధతిని జరగవలసిందీ సవివరంగా సూచిస్తూ మరొక పథకంకూడా తయారుచేశారు.

వాణిజ్యమండలులలో అన్నిరకాల వ్యాపారస్థులకూ పత్రికలకూ ప్రాతినిధ్యం ఉన్నదనీ, ఇవి సమిష్టిసంస్థలలో ఉండడం చేత విపరీత లాభాలకు ఇక్కడ ఏ మాత్రమూ అవకాశం ఉండదనీ, వాణిజ్యమండలుల ప్రతినిధులు తమ నివేదికలో విన్నవించారు. అదీగాక, వ్యాపారంలో ఉన్న లోకుపాతులు లోగుట్టు ఎరుగని ప్రభుత్వోద్యోగులకూ ఇన్‌స్పెక్టర్లకూ దొంగవ్యాపారాన్ని అరికట్టడం శక్యంగాదనీ, ఇది ఎవరికైనా సాధ్యమైతే అనుభవమున్న వ్యాపారస్థులకే సాధ్యం కావాలనీ వారు వక్కాణించారు.

గాంధీమహాత్ముడు పథకాన్ని మొత్తంమీద ఆమోదించాడనీ, తాను ఈ స్థానాను బలపరుస్తానని కూడా ఆయన వాగ్దానం చేశాడని తెలియవచ్చింది.

గాంధిజీతో కాంగ్రెసు నాయకుల సమావేశం

న్యూఢిల్లీ, జూలై 11: రాష్ట్రపతి ఆచార్యకృపలానీ, పండిట్ నెహ్రూ, సర్దార్ పటేలు, డా॥ రాజేంద్రప్రసాద్ గారలు ఇవాళ ప్రార్థనానంతరం గాంధీ మహాత్మునితో హరిజనవాడలో సంయుక్త సమావేశం జరిపారు.

జిన్నాగారితో లీగ్ నాయకుల గోష్ఠి

న్యూఢిల్లీ, జూలై 11: జిన్నాగారితో పరిమాన్దులీగు నాయకులు మంకీమరీక్ పేర్, సర్దార్ ఔరంగజేబ్ ఖాన్, నిస్తార్ గారలు సంప్రతించారు. మధ్యపరగణాల లీగ్ నాయకులుకూడా మాట్లాడారు.

శ్రీగుల్‌జారీలాల్‌నందా

బొంబాయి, జూలై 11: బొంబాయి కార్మికశాఖమంత్రిశ్రీగుల్‌జారీలాల్‌నందా గారు జనీవాలో జూలు 19 తేదిన ప్రారంభమగు అంతర్జాతీయ కార్మికసభలో పాల్గొనుటకు జూలై 14 న బొంబాయినుండి బయలుదేరి వెళ్లెనరు. సభ మూడునాల్లు వారముల పర్యంతము జరుగును. సభ సమాప్తమైన తరువాత నందాగారు బెల్జియము, హాలెండు, స్వీడెను, ఇంగ్లాండు జట్టి దాదాపు రెండుమాసములలో భారతదేశము తిరిగివత్తురు. అ. ప్రె.

గిబ్సన్ రాజీనామా

లాహోరు, జూలై 11: రాజ్యాంగ పరిషత్తులో ఆంగ్లో ఇండియన్ల ప్రతినిధిగా వున్న సి. ఇ. గిబ్సన్ తన సభ్యత్వానికి రాజీనామా ఇచ్చారు. పాకిస్థాన్ లో వుండే ఆంగ్లోఇండియన్ల భవిష్యత్తు పాకిస్థాన్ రాజ్యాంగ పరిషత్తుపై ఆధారపడి వుంటుందన్న దే వీరి రాజీనామాకు కారణమట.

జోధపూర్ మహారాజా మరణం

జోధపూర్, జూలై 10: జోధపూర్ మహారాజా సర్ ఉమాయిద్ సింగ్ జీ సాహెబ్ బహదూర్‌గారు నిన్న మధ్యాహ్నం పరమపదించారు. అపెండిసైటిస్‌కు శస్త్రచికిత్స చేసినతర్వాత మౌంట్ ఆబూలో వీరు పరమపదించారు.

కాంగ్రెసునాత్మ నియమావళి వాయిదా

అలహాబాద్, జూలై 10: రాష్ట్రంలో సత్వర పరిణామాలు జరుగుతున్న రాజకీయ పరిస్థితి దృష్ట్యా కాంగ్రెస్ కార్యవర్గంవారు నూతన నియమావళిని రూపొందించడం ప్రస్తుతం వాయిదా వేశారని తెలుస్తున్నది. కాంగ్రెసులో క్రమశిక్షణ నెలకొల్పడానికి, ఎన్నికలలో దుర్వినియోగాలను తొలగించడానికి అఖిలభారత కాంగ్రెసు కమిటీ కార్యాలయంవారికి సర్వాధికారాలు ఇచ్చినట్లుగూడా తెలుస్తున్నది. ఇప్పటి కాంగ్రెసు నియమావళి ప్రస్తుతానికి అమలులో ఉంటుంది.

కెనడా - అమెరికాల సన్నిహిత సహకారం

ప్రపంచపునరుద్ధరణ కృషికి అత్యావశ్యకమని ట్రూమన్ విజ్ఞప్తి

కెనడియన్ ఉభయశాసనసభల సమావేశంలో ట్రూమన్ ఉపన్యాసం

ఒట్టావా, జూలై 11: "సామాన్య ప్రజాదాహాళ్యం స్వయంకృషిపై యుద్ధేచ్ఛగా తమ భవిష్యత్తానికి రూపురేఖలు దిద్దుకొంటూ గమ్యస్థానానికి చేరడానికి అనుపుగా. యీ రుజాగ్రస్తమైన ప్రపంచాన్ని పునర్నిర్మించి యితఃపూర్వ పరిస్థితుల పునరుద్ధరించే కృషిలో కెనడా అమెరికాలో సన్నిహితంగా సహకరించి పనిచేయాలి." అని అధ్యక్షుడు ట్రూమన్ యివ్వాళ కెనడియన్ కామన్సు, సెనెట్, సభల సంయుక్తసమావేశంలో ఉపన్యసిస్తూ కెనడా నుద్దేశించి ఒక విజ్ఞప్తి చేశారు. ఈ సంయుక్తసమావేశంలో ట్రూమన్ ఇవ్వాళ చేసిన ఉపన్యాసం అంతర్జాతీయ రాజకీయ పరిస్థితుల్లో మార్పుతెచ్చి పెట్టగల చరిత్రాత్మకమైన ఉపన్యాసం. అమెరికా ప్రభుత్వం తరపున ట్రూమన్ కెనడాను సందర్శించడం యిదే ప్రథమపర్యాయం.

షటిన్నాత్ర ప్రణాళిక

ఈ ఆశయ సాధనకై కెనడా అమెరికాలు అనుసరించే విధానం యీ అరు సూత్రాలమీద నడుస్తుందని ట్రూమన్ తెలియజేశాడు.

(1) ఇరుగుపొరుగురాజ్యాలైన కెనడా, అమెరికాలు తరతరాలుగా యే విధంగా జీవించగలిగాయో, అలాగే, స్వేచ్ఛా, శాంతిసౌభాగ్యాలు, సమతా సుహృద్భావాలు వీటితో విరాజిల్లగల నూత్నప్రపంచ నిర్మాణమే కెనడా అమెరికాల లక్ష్యం. ఈ ప్రపంచంలో వివిధదేశాలు ఒకటి నొకటి పరస్పరం గౌరవించుకొంటూ జీవిస్తాయి.

(2) ఈ లక్ష్యసాధనకై తమ చేతనైనంతవరకు సహాయపడ నభిలషించే దేశాలకు యితోధికంగా తోడ్పడుతూ, ప్రపంచ పునరుద్ధరణకు యీ ఉభయ దేశాలు తమ శక్తివంచనలేకుండా కృషి చేస్తాయి.

(3) ఇతరుల స్వపరిపాలనాధికారహక్కును గౌరవిస్తూ, తమ అభీష్టానుసారము స్వపరిపాలన నెరపుకోడానికి కృతనిశ్చయమైయున్న దేశాలకు మేము సహాయం చేస్తాం.

(4) ఇతరులను బలవంతపెట్టడంగాని, లేక తాము బలవంతపెట్టబడడంగాని, యితరులను భయపెట్టుట లేక తాము భయపడుటలేకుండా యిరుగుపొరుగు వారితో శాంతియుతంగా జీవించదలుచుకొన్న దేశాలకు మేము చేయూత నిస్తాం.

(5) వ్యక్తిహోదాను గౌరవించేటటువంటి, శాసనాన్నుసరించి యితరులతో పాటు అతనిని సమానంగా చూచేటటువంటి, ఓపినట్టుకు కృషిచేసి తన భవితవ్యాన్ని తానే నిర్ణయించుకొనే వ్యక్తి సంపూర్ణమైన స్వేచ్ఛ నొసగేటటువంటి దేశాలను మేము సమర్థిస్తాం.

(6) సర్వమానవకోటి శాంతి సౌభాగ్యాలతో జీవించడానికి అనువైన నూత్న ప్రపంచ నిర్మాణకృషిలో మాతో కలిసి పనిచేయదలచే వారితో మేము ప్రత్యక్షంగా సహకరించి పనిచేస్తాం.

యునైటెడ్ స్టేట్సు ప్రభుత్వ కార్యదర్శి "ఐరోపా ప్రణాళిక"ను ప్రత్యక్షంగా ఉదహరించి మాట్లాడకపోయినా దాన్ని గురించి పరోక్షంగా ట్రూమన్, యిలా అన్నాడు.

"ప్రపంచ పునరుద్ధరణకై మహత్తరమైన సహాయం చేయవలసిన విధి యీనాడు మన యీ ఉభయదేశాలపైనా ఉన్నది. ఈ బృహత్కార్యాన్ని జయప్రదంగా నిర్వర్తించాలంటే, విశాలమైన దృక్పథం, నిరంతరమైన కృషి అవసరము.

యుద్ధఫలితంగా ఎదుర్కోవలసి వచ్చిన కొప్ప యిబ్బందులను ఎలా గడచి గట్టెక్కగలిగామో అలాగే, యిప్పుడు మన మార్గంలో ఉన్న క్లిష్టప్రతిబంధకాలను గూడా అధిగమించగలమనే నేను మనఃపూర్వకంగా విశ్వసిస్తున్నాను.

నూడిపదార్థాలు, మార్కెట్టు ప్రతివారికి యేవిధమైన నిర్బంధం లేకుండా స్వేచ్ఛగా లభించేటట్లు చేయడం, వ్యవసాయం, పరిశ్రమలు శీఘ్ర ప్రపంచ సార్వత్రికంగా అభివృద్ధిచేయడం, ప్రకృతిజన్యమైన ఫలసాయం ప్రపంచ ప్రజలందరికి న్యాయంగా పంపిణీజరిగి అధికంగా లభించేటట్లు చేయడం — యిదే మన ప్రధాన లక్ష్యం.

"ప్రపంచ చరిత్రలో యిది చాలా విషమఘట్టం. ఈ సమయంలో. ప్రపంచంపట్ల మన భాగ్యాలను యునైటెడ్ స్టేట్సువాసులమైన మనం సంపూర్ణంగా గుర్తెరిగాము. కడిచిపోయిన యుద్ధానికి, ముందేర్పడబోయే శాంతికి (యిదిమంతా సుస్థిరంగా ఏర్పడుతుందనే ఆశ కన్పించడంలేదు) మధ్యనున్న యీ సంధి కాలంలో యీ పరీక్ష సమయంలో, నిస్సహాయమైన పేదిల ప్రజాకోటి సహాయంకొరకు చేయుచాతకొరకు మనపట్ల మోరెత్తుకొని చూస్తున్నది. స్వావలంబన, ఆత్మవిశ్వాసం చేకూరేంతవరకు, యీ పేదిల ప్రజలు సహాయంకొరకు యీ లాగే మనవైపు చూస్తుంటారు. మన ఆశయ సాఫల్యం, అమెరికా ఆంతరంగిక భద్రత, నైతికబల సంపత్తి వీటిపైనే ఎక్కువగా ఆధారపడి ఉంటుంది. "పరిపూర్ణమైన ఆత్మవిశ్వాసంతో, కృతనిశ్చయులమై యీ సవాలు నెదుర్కొంటాము.

యుద్ధకాలపు ఒడంబడికల పునరుద్ధరణ

యుద్ధకాలంలో కెనడా-అమెరికాలు పరస్పరం చేసుకొన్న పారిశ్రామిక ఒడంబడికలను పునరుద్ధరించుకోవడం అవసరమని, కెనడా ప్రధాని మెకంజీకింగ్, యివ్వాళ కెనడియన్ కామన్సు సెనెట్ సభల సంయుక్త సమావేశంలో ఉపన్యసించడానికి ట్రూమన్ అధ్యక్షుని ఆహ్వానిస్తూ ఆ సందర్భంలో సూచించాడు.

లోగడ యుద్ధకాలంలో రూజ్‌వెల్టుకు, తనకు జరిగిన హైడ్‌పార్కు ఒడంబడికను ఉదహరించి మాట్లాడుతూ మెకంజీ యిలా అన్నాడు.

"పరస్పర రక్షణకు, ఉత్పత్తి ఆర్థిక స్థితుల పెంపుదలకు కెనడా అమెరికాలు ఉమ్మడిగా కృషిచేయడానికి యిలాంటి ఒడంబడికలు ముఖ్యమైన ప్రాతిపదిక; యుద్ధాన్ని జయించడానికి గొప్పగా సహాయపడ్డ యీయుద్ధకాలపు ఒడంబడికలను, శాంతికాలంలో ప్రజాశ్రేయస్సును, భద్రతను పరిరక్షించడానికిగాను యుద్ధానంతరంగూడా పొడిగించడం అవసరమన్న విషయం పదేపదే మనం వింటున్నందుచేత యుద్ధకాలంలో యేర్పడ్డ యీ సహకారాన్ని యిప్పుడుకూడా మనం పొడిగించుకొంటే, తత్ఫలితంగా కెనడా అమెరికా పరస్పర ప్రయోజనాలు సాధింపబడడమేగాకుండా, అంతర్జాతీయ సహకారంతో ప్రపంచ దేశాల అన్యోన్యంగా జీవించడానికి యిది పునాది కాగలదు."

కెనడాలో ప్రస్తుత మేర్పడిన అమెరికన్ డాలరు కొరతను దుస్థితిలో ఉన్న ఐరోపా రాజ్యాలకు కెనడా సహాయం లభించడానికి పరిష్కార మార్గంగా లోగడ హైడ్‌పార్కు ఒడంబడికను పునరుద్ధరించేందుకై కెనడా అమెరికా ప్రభుత్వ ప్రతినిధుల మధ్య సమాలోచనలు జరుగుతున్నాయి అనే యిక్కడనుండి లండను లోను అనుకొంటున్న సమయంలోనే, మెకంజీ యీ సూచన చేయడం తటస్థించింది.

ఇండోనీషియాలో సర్వసైన్య సమీకరణ

ప్రమాద పరిస్థితిని ఎదుర్కోడానికి రిపబ్లికన్ ప్రభుత్వ సన్నాహాలు

అవసరమైతే డా॥ షారీర్ అంతర్జాతీయ పరిష్కారాన్ని కోరవచ్చునని సూచన

బటేవియా, జూలై 11: ఎటువంటి అవసర పరిస్థితులనైనా ఎదుర్కొనటానికి సర్వసైన్యమును సమీకరణ చేయవలసిందని ఇండోనీషియన్ రిపబ్లిక్ అధికారులు ఆజ్ఞాపించినట్లు, జోగ్‌జోకర్తాలోని రిపబ్లికన్ ప్రభుత్వ రేడియో ప్రకటన తెలియజేస్తున్నది.

డచ్ ప్రతిపాదనలకు ఇండోనీషియా సమాధాన మిచ్చిన తరువాత ఏర్పడ్డ నిస్తబ్ధత ఈ ప్రకటనతో అంతమైంది.

ఇండోనీషియా రాజకీయ స్వాతంత్ర్యమనుభవించిన 22 నెలలలో ఇది అతి విషమ ఘట్టమని అంటున్నారు.

ఇండోనీషియన్ సమాధానమును పరిశీలించి, డచ్ ప్రభుత్వమునకు సిఫారసు చేయుటకు డచ్ కమిషనర్-జనరల్ ఇక్కడకు వచ్చును. కాని ప్రస్తుతం డచ్ అనధికారవర్గాలలో ఈ సమాధానమపట్ల అసంతృప్తి ఎక్కువగా వ్యాపించిపోయింది.

సైనికులకు తర్ఫీదు

ఇదివరకు జపాన్, యాజమాన్యాన పని చేసిన సైనికులందరూ వెంటనే హాజరు కావాలని జోగ్‌జకర్తా రేడియోలో చెప్పబడింది. అన్ని వర్గాలనుండి క్రొత్త సైనికులను చేర్చుకుంటున్నారు. అక్కడక్కడ సైనికులకు రక్షణ తర్ఫీదులు కూడా ఇస్తున్నారు.

సురబాయ రంగంలో పరిస్థితి విషమించిందని డచ్‌వారంటున్నారు. బంజువంగీ ప్రాంతంలో తీరరక్షణలపై ఇండోనీషియనులు కాల్పులు చేసినట్లు వారే ఒప్పుకుంటున్నారు.

మనజేళం మనజాతి పెద్ద అపాయములో వున్నది. మన చరిత్రలో కల్లా ముఖ్యమైన ఘట్టంలో ఈనాడు మనం వున్నాం అని "మెర్డెకా" అనే రిపబ్లికన్ పత్రిక వ్రాసింది.

షరీర్ విజ్ఞప్తిచేస్తాడా?

డచ్ కమిషన్, జనరల్ ఇండోనీషియన్ సమాధానమును తిరస్కరిస్తే అంతర్జాతీయ పరిష్కారంకోసం డా॥ షరీర్ విజ్ఞప్తి చేయవచ్చని అధికార వర్గాలవారు అంటున్నారు. డా॥ షరీర్ ప్రస్తుతం ఉత్తర తీరంలోవున్న చెరిబోన్‌లో వున్నాడు. "భారీ యుద్ధం జరుగకపోయినా చిన్న చిన్న ఘట్టములు జరిగే అవకాశం లేకపోలేదని జోగ్‌జకర్తాలోని "నేషనల్" పత్రిక వ్రాసింది. డచ్ కమిషన్, జనరల్ ఇండోనీషియన్, సమాధానమును తృణీకరిస్తాడనే యీ పత్రిక భావిస్తోంది.

మే 27 వ తేదీన డచ్‌వారు చేసిన ప్రతిపాదనలలో ఇండోనీషియన్ వాణిజ్య వ్యవహారాలను చక్కబరచడానికి ఫెడరల్ కేంద్ర ప్రభుత్వం ఒకటి డచ్ యాజమాన్యాన నెలకొల్పబడవలెనని సూచింపబడింది. కేంద్ర ప్రభుత్వ స్థాపనకు ఇండోనీషియన్‌లు వప్పుకుంటూ అది జాతీయంగాను స్వతంత్రంగాను ఉండాలన్నారు.

ఇండోనీషియా-ఈజిప్టు సంధి

కైరో, జూలై, 10: ఇండోనీషియాతో స్నేహపూర్వక బాంధవ్యాలను ఏర్పాటు చేసుకుంటూ ఈజిప్టు ఒక ఒడంబడికకై ఈనాడు సంతకంచేసింది. ఇండోనీషియా తరపున సంతకంచేసిన విదేశాంగశాఖ ఉపమంత్రి ఆగస్ సలామ్ మిగతా అరబ్ రాజ్యాలతోకూడా ఇట్టి ఒడంబడికలను చేసుకోటానికి ఆయాదేశాలకు వెడతాడట.

గోవాను పోర్చుగీసు ప్రభుత్వంవదులుకోదు

అభిజ్ఞవర్గాల అభిప్రాయం

లిస్బన్, జూలై 10: ప్రస్తుత పోర్చుగీసు ప్రభుత్వం గోవాను వదులుకోనేటట్లు లేదని యిక్కడి అభిజ్ఞవర్గాలవారు భావిస్తున్నారు. అధ్యక్షుడు మార్షల్ కారమోనా వయోవృద్ధుడవుతున్నాడని, అందుచేత ఆయన సేనాపతులను అదుపులో పెట్టలేకుండా ఉన్నాడని యిక్కడివారు అనుకొంటున్నారు. తిరుగుబాటుచేసిన సేనానాయకులను కొంతమందిని యిప్పటికి కొలది మాసాలుగా అరెస్టుచేసినప్పటి, ప్రభుత్వ పక్షంపై తిరుగుబాటు యింకా జరుగుతునేఉందని, యిది యేక్షణానైనా ప్రజ్వలించవచ్చునని భావిస్తున్నారు. సాలజర్ ప్రభుత్వం పతనంకావచ్చని, యిది క్రమేణా జరుగగలదని తెలుస్తోంది.

అధ్యక్షుడు కారమోనాకు విశ్వాసపాత్రమైన సేనానులే యిప్పుడు యీ తిరుగుబాటును రెచ్చగొడుతున్నారట. పూర్వపు సేనానుల లోపాలను బయటపెట్టి, వారిని బహిరంగంగా నిందించి, యిప్పుడు సేనానాయకులు వారితో కత్తిత్వాన్ని తెచ్చుకొన్నారు. నిరుద్యోగము, ఆహార కొరత ప్రజాసామాన్యం భరించలేకుండా ఉండట.

అందుచేత ప్రస్తుత ప్రభుత్వం గోవాను వదులుకొంటే, దీన్ని కారణంగా తీసుకొని సాలజార్ ప్రభుత్వాన్ని పడగొట్టడానికి వీరు ప్రయత్నంచేస్తారని అనుకొంటున్నారు.

సయాంలో బియ్యం కంట్రోలు పోదు

బాంకాక్, జూన్, 11: బియ్యపు కంట్రోలును గురించి రాజ్యత్రయ ఒడంబడిక ఆగస్టు 15 తేదీన అంతమొందుతుంది. ఆపైనకూడా అటువంటి కంట్రోలుతో అమలుజరపటానికి సయాంప్రభుత్వం నిశ్చయించిందని సయాం వాణిజ్యశాఖామంత్రి డా॥ డ్యూయన్ బురాంగ్ అన్నాడు. బహుశః ఈ కంట్రోల్‌వల్ల దేశంలోని కంట్రోల్ విధానం ఇంకా బాగుపడవచ్చునని కూడ ఈయన అన్నాడు.

లాహోరు, జూన్ 11: పంజాబు రాష్ట్రములో జలందరు జిల్లాలో గ్రామాల వారు ఆల్లరిమూకలను నిరోధించినందుకుగాను భూములకు శిస్తు రెమిషన్, ఇచ్చినారు.

ఆఫ్రికాలో మెడిటరేనియన్ తీరంలో అమెరికా అధికార ప్రాబల్యం

సోవియట్ పత్రిక "ఇజ్వెస్టియా" విమర్శ

మాస్కో, జూన్, 11: ఆఫ్రికాలోను, మెడిటరేనియన్ ప్రాంతంలోను అధికారాన్ని హస్తగతంచేసుకోవాలని అమెరికా దురాశపడుతున్నదని సోవియెట్ అధికార వార్తాపత్రిక ఇజ్వెస్టియాలో రాజకీయ విలేఖరి వాల్టమీర్ లీనెడ్జ్‌కీ వ్రాశాడు.

యుద్ధకాలంలో ఆఫ్రికా అంతటా స్థావరములను అమెరికా ఏర్పరచుకొన్నది. ఇప్పుడు మెడిటరేనియన్ ప్రాంతంలో కూడా పాతుకుపోవటానికి ఆలోచిస్తున్నది. అమెరికాయొక్క సర్వప్రపంచ వ్యాప్త స్థావరములలో మెడిటరేనియన్‌ను ఒక బలవత్తర కేంద్రంగా ఉంచుకోవాలనే ఉద్దేశాన్ని బయల్పరచకుండా ఆఫ్రికాయందంతటా అమెరికా స్థావరములను యుద్ధానంతరంకూడా నిర్మించుకొన్నది. బ్రిటిషు పలుకుబడికి పట్టుగొమ్మయగు ఈజిప్టు, సుడాన్‌లలోను, చివరికి దక్షిణ ఆఫ్రికాలోనుకూడ తనకు పలుకుబడిని అమెరికా నిర్మించుకుంటోంది. ఇవన్నీ చాలక, పశ్చిమ ఆఫ్రికాతీరంలోను, ఎర్రసముద్ర ప్రాంతంలోనుకూడా తమ అధికారం నాశనాలని అమెరికన్ పైరేట్లు కోరుతున్నారట అని ఈ వ్యాసంలో ఆయన వ్రాశాడు.

కెన్యాలో తెల్లజాతి ఫాసిస్టువైఖరి

భారతీయుల తీర్మానం

నైరోబీ, జూన్, 11: కెన్యాలోని తెల్లజాతివారు ఫాసిజానికీ నాజీజానికీ ముఖ్యకారకులని కెన్యా భారతీయ సంఘంవారు కాంకమేగాలో సమావేశమై తీర్మానించారు.

బ్రిటిషు తూర్పు ఆఫ్రికాలోని దేశాలన్నిటికి సంబంధించిన కొన్ని ముఖ్య శాఖలను ఏకకేంద్రంద్వారా పాలించడానికి తయారు చేయబడిన పథకాన్ని గురించి చర్చించడానికి ఈ సమావేశం ఏర్పాటు చేయబడింది. ఈ క్రొత్త పథకంలో సర్వజాతుల సమానత్వం అన్న సూత్రాన్ని ఏమాత్రం అవలంబింప బడలేదని వారన్నారు. "తెల్లరాజ్యం నాశనం కావాలి." అనే పదంతో ఈ తీర్మానం ముగించబడింది.

బెంగాల్ రాష్ట్రవిభజననిర్ణయ విధానం: గవర్నరుప్రకటన

కలకత్తా, జూలై 11: బెంగాలురాష్ట్రవిభజన విషయము నిర్ణయించేటందుకు బెంగాలు రాష్ట్రములో ముస్లిములు అధికసంఖ్యాకులుగాఉన్న ప్రాంతాలకు సంబంధించిన శాసనసభా సభ్యులున్నూ ముస్లిమేతరులు అధికసంఖ్యాకులుగా ఉన్న ప్రాంతాల శాసనసభా సభ్యులున్నూ రెండుభాగాలుగా ఈనెల 20 వ తేదీన సమావేశము అవుతారు.

ముస్లిము మెజారిటి ప్రాంతాల సభ్యుల సంఖ్య 145. అందులో 108 ముస్లిములు. 41 మంది హిందువులు. ఒకడు ఇండియన్ క్రిస్టియన్. హిందూ మెజారిటి ప్రాంతాల సభ్యులు 80 మంది. వీరిలో 54 మంది హిందువులు నల్గురు ఆంగ్లో ఇండియన్లు ఒకరు భారతీయ క్రైస్తవుడు 21 మంది ముస్లిములు.

బెంగాలురాష్ట్ర విభజనము తప్పదు అనే సంగతి ఇదివరకే తేలిపోయింది. ఈ రెండుపార్టీలలో ఏ పార్టీ అధిక సంఖ్యాకులు విభాగము కోరినా బ్రిటిషు ప్రభుత్వమువారి ప్రకటనము ప్రకారము విభాగము తప్పదు.

బెంగాలు శాసనసభలో యూరపియన్ సభ్యులుతప్ప తక్కిన రెండుభాగాలకు సంబంధించిన సభ్యులున్నూ జూన్ 20 వ తేదీన సమావేశము కావలెనని గవర్నరు తెలియచేసినాడు.

బెంగాలురాష్ట్రములో ముస్లిము మెజారిటి జిల్లాలసభ్యుల సమావేశానికి బెంగాలు శాసనసభాధ్యక్షుడు నూరుల్ అమీన్‌ను అధ్యక్షుణ్ణిగానూ హిందూ మెజారిటి జిల్లాల సభ్యుల సమావేశానికి బర్వాన్ మహారాజాధి రాజును అధ్యక్షుణ్ణిగా నియమించినట్టున్నూ బెంగాలు గవర్నరు ప్రకటించినాడు. బ్రిటిషు పథకము 7 వ పేరాలో చెప్పి ఉన్నట్టుగా రెండుభాగాల వారున్నూ జాయంటుగా సమావేశము అయ్యేవుపక్షములో ఆ జాయంటు సమావేశానికి నూరుల్ అమీన్ అధ్యక్షత వహించవలసి ఉంటుంది.

రెండుభాగాల వారున్నూ సంయుక్తముగా ఉండవలెనని నిశ్చయించి యీ అంశాన్ని యావత్తు సదివారున్నూ కలసి ఏ రాజ్యాంగ పరిషత్తులో చేరవలసిందని ఏ ఒక శాసనసభా సభ్యుడు కోరినప్పటికి యూరపియన్ సభ్యులకు మినహాయించి యావత్తు శాసనసభయున్నూ సమావేశము అయి నిర్ణయించవలెనని బ్రిటిషు ప్రభుత్వ పథకము 7 వ పేరాలో చెప్పిఉంది. ఆ సందర్భములో రెండుభాగాలవారి జాయంటు సమావేశానికిన్నీ నూరుల్ అమీన్ అధ్యక్షుడుగా ఉంటాడని గవర్నరు ప్రకటించినాడు.

బెంగాలురాష్ట్రవిభజన ఉభయసంఘాల సంరంభము

కలకత్తా, జూలై 11: సరిహద్దు కమిషన్‌వారికి ముస్లిము మెజారిటి ప్రాంతాలను గురించి తెలియచెప్పడానికోసము ఒక కమిటీ ఏర్పడ్డది. కలకత్తా ఇస్లామియాకళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఐ. హెచ్. జుబార్ ఈ కమిటీకి అధ్యక్షుడు. ఈ కమిటీలో యింకా ఆరుగురు సభ్యులను చేర్చుకోడానికి ఆయనకు అధికారము ఇచ్చినారు. అస్సాము బెంగాలురాష్ట్రాలలో ముస్లిములు అధికసంఖ్యాకులుగా ఉన్న ప్రాంతాలను గురించిన అంకెలు, భౌతిక విషయాలు, ఆర్థికవిషయాలను అన్నిటినీ తెలుసుకొని రాష్ట్రీయ ముస్లిములీగువారి ద్వారా ఆయా విషయాలను సరిహద్దు నిర్ణయసంఘమునకు తెలియచేస్తారు.

హిందూ మెజారిటీప్రాంతాలకు ఇదివరకే నూతన బెంగాలుసంఘమువారు సరిహద్దు నిర్ణయసంఘాన్ని ఒకదానిని ఎస్. యస్. మోదక్ అధ్యక్షతను నియమించినారు.

పంజాబు, బెంగాలురాష్ట్ర విభజనము

లీగునాయకుల చర్చ

న్యూఢిల్లీ, జూన్ 11: బెంగాలు పంజాబు లీగునాయకులతో యీరోజున లియాఖత్ అలీఖాన్ సరిహద్దు కమిషనర్‌ను గురించి చర్చించినాడు. ఆ సమావేశములో సుహ్రావర్దీ, ఫజులుల్ రహమాన్, తమీజుద్దీన్, యూసుఫ్ అలీదారి, నాజిర్ మాలిక్, మౌలానా అక్రమఖాన్ ఖాన్, ఇఫ్తికర్ హుసేన్ ఖాన్ (మామ్‌దోత్) ఫిరోజ్ ఖాన్ నూన్, మియాన్ ఇఫ్తికర్ ఉద్దీన్, షౌకత్ హయత్ ఖాన్, మియాన్ బషీరుద్దీన్ అహమ్మద్ హాజరుఅయినారు.

సుహ్రావర్దీయున్నూ ఫజులుల్ రహమాన్‌న్నూ రేపు ఉదయము విమానములో కలకత్తాకు వెళ్లిపోతారు.

తూర్పుబెంగాలులోని పుణ్యక్షేత్రాల సమస్య

న్యూఢిల్లీ, జూన్ 11: దేశవిభజన ఒప్పుకు జరిగేటట్లయితే హిందువులలో లక్షలకొలది జైనులకు యాత్రాస్థలాలైన తూర్పు బెంగాలు నాదియా జిల్లాలో ఏ నవద్వీప్, శాంతిపూర్ పట్టణాలను ఇండియన్ యూనియన్ అధికారంలో ఉండేటట్లు చేయవలసిందని, బెంగాలురాష్ట్ర కాంగ్రెసుకమిటీ ఉపాధ్యక్షురాలు శ్రీమతి లావణ్యప్రభేదత్త గారు ఒక విజ్ఞప్తి చేస్తున్నారు.

గాంధిజీ హితవు

(1 వ పేజీ తరువాయి)

నేను ఈ పదంతిని ఖండించవలసి వచ్చింది. జనిగాక నా చెవినపడ్డ పదంతి ఒకవేళ చివరికి అసత్యమేనని తేలితే, దానిని చెప్పేంటనే అరికట్టవలసి వుంటుందని నేను ఉద్దేశ్యపడ్డాను. ఎందుచేతనంటే, అసత్యపదంతి వ్యాపించడం ఎవ్వరికి శ్రేయస్కరం కాదు. బెంగాలు బాగుగా ఉండాలని వాంఛించడమే గనక దోషం అయితే, నేను ఈ విషయంలో ఘోరమైన దోషినని హృదయపూర్వకంగా ఒప్పుకుంటాను. ఉభయపక్షాలకు సమ్మతమై మానవత్వాదులు పోగొట్టకోకుండా రాష్ట్రము యొక్క ఐక్యతను సంరక్షించుచడం సాధ్యమైతే, నేను ఏకాకిగానైనా దానికోసం పోరాడడానికి సంసిద్ధంగా ఉన్నాను. నాకు వ్యక్తిగత రాజకీయపు పెత్తుకాదు. స్వలాభంకోసం పన్నే వ్యూహంకాదు. నేను కాంక్షిస్తున్నది యథార్థమైన ఐకమత్యం, అసలైన హృదయానుబంధం. రాష్ట్రీ ముస్లిలీగుకూడా వ్యక్తికు విముఖంగా ఉన్నది. అయినప్పటికీ బెంగాల్‌లోని ముస్లింలేగనక హిందువులకు తుమువల్ల ఈ మణ్మాత్రమైనా హానికలగదని వాచాకర్మణా నిరూపించగలిగి నట్లయితే, రాష్ట్రాన్ని విభజించవలసిన అవసరం కలగనే కలగదు. కాని దురదృష్టవశాత్తు, రాష్ట్రంలో సరిగా దీనికి విరుద్ధమైనటువంటి దుర్నిమిత్తాలే గోచరిస్తున్నవి. అయితే తరుణం ఇప్పటికి మించిపోలేదు. హిందువులూ ముస్లింలు సిక్కులు దేశంలోని వివిధవర్గాలూ ఐకమత్యం సాధించడానికి ఇప్పుడైనా అవకాశం ఉన్నది. జూన్ 3 వ తేదీ డాక్యుమెంటును చిత్తుకాగితంలాగా చుట్టజుట్టి బుట్టుదాఖలు చేయడానికి అవకాశం ఇంకా చెయిజారిపోలేదు. ఏ పక్షానికీ ఈ ఒడంబడిక సంతృప్తికరంగాలేదు. దేశవిభజనను తమంతట తాము కావాలని కోరడంలేదని కాంగ్రెసు ప్రతినిధులు విస్పష్టం చేశారు. బెంగాలు పంజాబు రాష్ట్రాలను విభజించడం జిన్నాగారికి సమ్మతంగాదు.

కాబట్టి నేను జిన్నాగారికి సూచించేదేమిటంటే, ఇప్పటికైనా తాను కోరుతున్న పాకిస్తాన్ అంటే ఏమిటో, ముస్లిం అధికసంఖ్యాక పరిపాలనవల్ల తమకు ఏమి ఒనగూడుతుందని ఆయన అడిగేస్తున్నాడో జిన్నాగారు ప్రపంచానికి బట్టబయలు చెయ్యాలి.

కాంప్‌బెల్‌పూర్ ప్రాంతాలనుంచి కొంతమంది మిత్రులు ఇటీవల నన్ను వచ్చి కాంప్‌బెల్‌పూర్‌లో తమప్రాంతం ముందు అయినా సరే తీరంగా [illegible] లేవో అని వారు ఆందోళన పడుతున్నారు. "నామమాటకు వారు దైర్యపడి [illegible] ఈ ప్రపంచంలో ఇంకో దేశమన్న [illegible] లేదు. మనుష్యుణ్ణి జాచి [illegible] జవవలేదు. పాకిస్తాన్, అంటే [illegible] పడ నవసరం కలగదని నాదిశ్వాసం. [illegible] నివసిస్తున్న ప్రాంతం పాకిస్తానులో [illegible] బోతున్నదని చెప్పి, ఇలా ప్రాణభీతి [illegible] డం పొరపాటని నేను ఆ మిత్రులకు చెప్పాను. కాని నా సలహావల్లనో వారికి ఇంచుక అయినా గుండెనిబ్బరం కలగలేదు. పాకిస్తాన్ ప్రాంతాలలో నివసిస్తున్న ముస్లిమేతరులందరివలెనే వీరూ భయకారులై పోయినారు. కాని నిజానికి ముస్లిమేతరులకు ఈ ధైర్యవచనాలు చెప్పవలసిందీ నేను కాద

సౌందర్యమునకు మూలతీయము ఆరోగ్యము. ఆరోగ్యవంతమైన శరీరమైనేనే తప్ప. సౌందర్యమునకు యెటువంటి దోహదము విజయవంతము గాజాలదు. ఆరోగ్యవంతమగు శరీరాన్ని కలిగి వుండటానికి. పైత్యరసముయొక్క కదలిక ముఖ్యాంశాలలో నొకటి. పైరన్సు బై-కొలెట్సు, చాలవరకు పిత్తసారాన్ని వృద్ధిపరచి. ఆహారం జీర్ణమగుటకు సహాయపడుతుంది. ఈ విధంగా రక్తాన్ని బలపరిచి వాస్తవిక సౌందర్యానికి పునాదియగు మంచి ఆరోగ్యాన్ని కలగ జేస్తుంది. ఇది ఋజువు పరచబడిన శక్తిగల శాస్త్రీయ పద్ధతిగా విపణి చేయబడినది.

BI-COLATES
STEARNS

పర్టబ్‌మల్ గోవిందరామ్ వారి
"జింక్లిన్"
ఎగ్జిమా, గజ్జి, దురద, కాల్పులు, కత్తిదెబ్బలు, గాయములు అన్నిటికి పనికి వచ్చును.
ధారాళమైన షరతులమీద స్టాకిస్టులు కావలెను.
PARTABMULL GOBINDRAM.
Post Box No. 2470, Calcutta.

ఎ. వి. విలియంవారి "లుకోరియా క్యూర్"
స్త్రీ గర్భాశయ సంబంధమైన సమస్త వ్యాధులను నివారించి ఆరోగ్య కలులుగను, సంతానవతులుగను చేయుటలో సాటిలేని విద్యావిధము. 90 మాత్రల బ్యాకెట్టు రూ. 2-8-0. — పోస్టింగ్ పోస్టేజి అదనం.
ఆయుర్వేద వైద్యవిలయం,
కాకినాడ — మచిలీపట్నం.
బ్రాంచీ మెడికల్‌స్టోర్సు — రాజమండ్రి.
ఆలయం రోడ్డు — మచిలీపట్నం.
అన్ని మందుల షాపులలో కొనవలెను.

గవర్నమెంట్ ఆఫ్ ఇండియా
డిస్పోజల్స్ పక్షి బులెటిన్
అమ్మబడుచున్నది

మీకు వీటిపైన ఆసక్తి ఉంటే:

1. పెండ్లు బహిరంగంగా తెరచి. ఉదహరించబడిన రిజర్వుధరకు పైన గరిష్ఠధర పెట్టినవారికి విక్రయించబడే మిగులువస్తువుల పట్టికలు.
2. ముఖ్యమైన వేలంఅమ్మకాలకు సంబంధించిన ప్రకటనలు, మొత్తం రాశిలో విక్రీతరకాలయొక్కయు.
3. అమ్మకంషరతులు, పెండర్ల వద్దతి, పెండర్లకు ఆఖరుతేది.
4. మిగులు నిల్వలకు సంబంధించిన ఇతర లోగట్టా.

ఈ క్రింద ఇంగ్లీషులో ఉన్నకూపను పూర్తిచేసి చందాదారుగా చేరండి.
ఆరు నెలలకు చందా రు 5 లు: ఈ మొత్తాన్ని ముందుగా మనియార్డరు ద్వారా గాని, క్రాస్‌చెయ్యని పోస్టల్ ఆర్డరు మూలముగాగాని సంపవలెను. చెక్కులు, పోస్టేజిస్టాంపులు అంగీకరించబడవు.
అంతేగాక, కొద్ది ప్రతులు, ప్రతి 1 కి 6 అణాలచెలకు (స్వయంగా కొనుక్కోడానికి) న్యూఢిల్లీ, బాంబే, కలకత్తా, లాహోరు, కాన్పూరు, మదరాసు, కరాచీలలోని డిస్పోజల్స్ ఆఫీసులలో దొరుకుతవి.

COUPON
CUT HERE ..... CUT HERE
The Director of Publicity,
Directorate-General of Disposals,
Shahjahan Road, NEW DELHI.
Please enrol me as a subscriber for the Disposals Fortnightly Bulletin. Money Order No.————has been sent to you separately/Postal Order for Rs. 5/- is enclosed herewith, being my subscription for six months.
Name (in Block letters)
Representing Firms
Address (in Block letters)
Town (in Block letters)
Name of Trade Association or Chamber of Commerce
CUT HERE
Issued by the Directorate-General of Disposals, Industries and Supplies Department, New Delhi.

చల్లపల్లి ఎస్టేటు రైతుల ధిక్కారం

అనేకగ్రామాలలో దౌర్జన్య చర్యలు

[స్వకీయ విలేఖరి]

మచిలీపట్నం, జూను 10: చల్లపల్లి ఎస్టేటులో చేరిన యీ క్రింది గ్రామాలలో ఆనగా (1) నిడుమోలు (2) పాలంకిపాడు (3) జొన్నలదొడ్డి (4) అయ్యంకి (5) మంగళాపురం (6) మాతేరు (7) చిగ్నపురం (8) పెదముత్తేవి (9) అవిరిపూడి (10) కక్కలగడ్డ మరియు రాగ్రామాలలో చల్లపల్లి రాజాగారి సొంత కమతం భూములలో సాగుబడిలోనున్న భూములను సాగులేని భూములను విభజించి హద్దులను ఏర్పాటు చేయుచు ఆయాగ్రామాలలోని యువకులు గట్లు వేయుచున్నారు. సాగు బడియగుచున్న భూములలో జిరాయితీ హక్కులు తమకు కలవని వాదించుచు రైతులు యీ గట్లను హద్దుగా ఏర్పాటుచేయుచున్నారు. వక్కలగడ్డగ్రామంలో జమీందారుగారి సొంతకమతం రాజాగారి పనివాండ్ల పాలేండ్లు ఉండేటటువంటి పాకలను రైతులు దౌర్జన్యంగా ఊడలాగివేసి నష్టపర్చినను తరిమివేసి. కొత్తగా తయారగుచున్న జమీందారి చట్టము ప్రకారం ఈ రైతులకు జిరాయితీ హక్కులు లభింపగల పని తలుచుచున్నారు. ఈ గ్రామాలలో చాలా అరాజకంగా ఉంది.

కొంతమంది అరెస్టుచేయబడిరి. వివరము లింకను పూర్తిగా తెలియలేదు.

రెవిన్యూమంత్రికి విన్నపాలు

చెన్నపట్నం, జూన్ 10: కృష్ణాజిల్లా పెదముత్తేవి, భట్లపెనుమర్రు గ్రామాలలో కమ్యూనిస్టుల ప్రోత్సాహంతో కొందరు రైతులు ఇతరుల భూములను అక్రమంగా, బలవంతంగా ఆక్రమిస్తున్నారని ఆగ్రామాల రైతులు చాలామంది రెవిన్యూమంత్రి శ్రీకళా వెంకట్రావుగారికి టెలిగ్రాముల ద్వారా విన్నపాలు పంపుకొన్నారు. ఈ సందర్భంలో పోలీసులు జోక్యం చేసుకొని నిరాకంక్షిస్తున్నారనీ, మంత్రిగారు తక్షణమే కలుగచేసుకొని పరిస్థితులు చక్కపరచాలనీ ఆ రైతులు కోరారు. మంత్రిగారు ఈ విషయమై అత్యంతశ్రద్ధ వహిస్తున్నారని తెలుస్తోంది.

సహకారశాఖ పునర్నిర్మాణం

విజయరాఘవాచారికమిటీ నివేదికపై అమలుకు సన్నాహాలు

చెన్నపురి, జూన్, 11: ప్రస్తుతం సహకార పునర్నిర్మాణంపై ఉన్న నివేదికలన్నింటినీ, ముఖ్యముగా ఖర్ టి. విజయరాఘవాచారి నివేదికను మద్రాసుప్రభుత్వ సహకారమంత్రి కల్లూరి చంద్రమౌళిగారి ఆలోచించి మద్రాసుప్రభుత్వ సహకారశాఖను రాష్ట్రీయపద్ధతులపై పునర్నిర్మాణం చెయ్యడానికి ఆశాఖ ప్రజలకుప్రయోజనకారిగా చెయ్యడానికి సన్నాహాలు చేస్తున్నారు. సహకారశాఖకు నూతన జీవాన్నిచ్చి పనిచేయించడానికి ఒకప్రణాళికనుగూడా మంత్రిగారు తయారు చేశారనీ, అది ప్రజాభిప్రాయానికి నేడో రేపో ప్రకటిస్తారనీ తెలుస్తోంది.

ప్రభుత్వ ప్రాజెక్టులకు ఇనుము సప్లయి అధికారి

మదరాసు, జూన్ 11: ప్రభుత్వం వారి అభివృద్ధిపథకాలకు ఇనుము ఉక్కు సప్లయికి పబ్లికు వర్క్సు శాఖ మునిసిపాలిటీలు పెట్టేదరఖాస్తుల ప్రాధాన్యమును నిర్ణయించుటకు రాష్ట్రీయఅధికారిగా పరిశ్రమలడైరెక్టరును మదరాసు ప్రభుత్వం నియమించియున్నది. చీఫ్ ఇంజనీరు యీ పనిలో రాష్ట్రీ అనుబంధ అధికారిగా వ్యవహరిస్తాడు. చిల్లర ప్రాజెక్టులకు వలయు ఇనుము ఉక్కు కావలిస్తే దరఖాస్తులను పరిశ్రమల డైరెక్టరుకు అందజేయవలెను. పబ్లికు వర్క్సు శాఖ మున్సిపాలిటీల క్రింద నిర్వహింపబడే విద్యుచ్ఛక్తి కర్మాగారాలు ప్రభుత్వ వర్క్సుపాపులు మునిసిపల్ వర్క్సుపాపులు వాటరు వర్క్సు మున్నగువాటికి ఇనుము ఉక్కు కావలిస్తే చీఫ్ ఇంజనీరుకు దరఖాస్తులను అందజేయవలెను. దరఖాస్తులను మంజూరుచేసే వరుసక్రమమును పై అధికారులు నిర్ణయించగలరు.

స్పీకరుకు టి. ఎ. రద్దు

చెన్నపురి, జూన్ 11: ప్రజకు సంబంధించిన సమావేశాలకు స్పీకరు, డెప్టీ స్పీకరు, డెప్టీ ప్రెసిడెంటు ప్రెసిడెంట్లు సంచారం జరిగినప్పుడు ఫస్టుక్లాసు టి. ఎ. ఇవ్వాలని ప్రకాశంప్రభుత్వంచేసిన ఉత్తర్వును మద్రాసుప్రభుత్వం రద్దుచెయ్యనున్నారని తెలుస్తోంది.

యూరప్ రాజ్యసమాఖ్య

అమెరికా సుముఖత

వాండెన్‌బర్గ్‌కు జార్జి మార్షల్ లేఖాంశం

వాషింగటన్, జూన్ 10: యూరప్‌లోని దేశాలన్ని "యునైటెడ్ స్టేట్సు ఆఫ్ యూరప్"ను ఏర్పరచుకుని మిత్రరాజ్యసమితిలో అంతర్భాగంగా వుండవలెనని అమెరికా కాంగ్రెస్ ఆమోదం నిమిత్తం ప్రవేశపెట్టదలచుకొన్న తీర్మానానికి విదేశమంత్రి జార్జి మార్షల్ తన అంగీకారాన్ని సూచించాడు.

సెనేట్ విదేశాంగవ్యవహారాల కమిటీ అధ్యక్షుడు సెనెటర్ వాండెన్‌బర్గుకు ఒకలేఖలో మార్షల్ ఇలా వ్రాశాడు:—"యూరప్‌లో కలహాలు అంతమవాలని అమెరికా వాంఛిస్తోంది; ఇప్పుడున్న యూరప్‌కన్న మంచిదిగా వుండగల ఏ విధానానికైనా మనం అంగీకరించవచ్చును.

యూరప్‌లో అటువంటి ఉత్తమ వ్యవస్థను నిర్మించటానికి మనం పాటుపడుచున్నామన్న దృఢవిశ్వాసం వుంటేనే. యూరప్‌లో యుద్ధాలు అంతరించి నాగరికత సుస్థిరంగా నెలకొనేటట్లు చెయ్యటానికి, కష్టాలను సహించటానికి ప్రజలు సిద్ధపడుతూంటారు. కాని యూరప్ రాజ్యాల ఆర్థిక రాజకీయ సంబంధాలను యూరప్ ప్రజలే నిర్ణయించాలి: మనం వారిపై ఏమీ బలవంతాన రుద్దరాదు."

యునైటెడ్ స్టేట్సు సెనేట్‌లోను, కాంగ్రెస్‌లోను పై విధంగా తీర్మానాలు ప్రవేశపెడతామని సెనెటర్ పుల్ బ్రైట్; గాసనభ్యులు థామస్ బాస్సుగారున్నూ తీర్మానాలు పంపారు. ఈ తీర్మానాలను ప్రవేశపెట్టి అంగీకరించినా అవి ఒక పట్టముకావు; ఒక ఉద్దేశ్య ప్రకటన మాత్రమే అవుతవి. వాటిని అధ్యక్షుడు అంగీకరించ నవసరంకూడాలేదు. ఈ తీర్మానాలను ప్రవేశపెట్టటమాలేదా అన్న విషయాన్ని విదేశాంగ వ్యవహార కమిటీవారు నిర్ణయించాలి. ఆ కమిటీ అధ్యక్షుడు వాండెన్‌బర్గు, "ఇప్పుడు అవసరంగా చేయవలసినపని చాల వుంది. వాటి తరువాత ఈ విషయం చూడవచ్చును" అంటున్నాడు.

'సర్వప్రపంచానికి స్వాతంత్ర్యంఅవసరం'

ఆఫ్రికన్లకు నెహ్రూ సందేశం

న్యూఢిల్లీ, జూన్, 11: ఆసియా రాజ్యాల మహాసభకు హాజరైన కెన్యా ఆఫ్రికన్ సమితి ప్రతినిధిద్వారా ఆఫ్రికన్లకు, భారతీయులకు పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ ఒక సందేశం పంపించాడు "స్వాతంత్ర్య ప్రాంగణంలో ప్రవేశిస్తున్న భారతీయులకు ఆఫ్రికా సోదరులకు శుభాకాంక్షలను పంపుతున్నారు. స్వాతంత్ర్యంకొరకు వారుచేసిన దీర్ఘసమరంలో భారతీయులకు కొక్కరికొకరకే పాటుపడలేదు. ప్రపంచంలోని పీడిత ప్రజానీకమంతా-ఆసియాలోనైనా, ఆఫ్రికాలోనైనా మరెక్కడైనా-వారిదృష్టిలోవుంది. స్వతంత్ర దేశం బానిసదేశం అనే విభాగానికి యీ నాడు ప్రపంచంలో తావులేదు. అటువంటి విభిజన కలతలకూ, యుద్ధానికి దారి తీస్తుంది. సర్వ ప్రపంచ స్వాతంత్ర్యంపై సుస్థిరశాంతి నెలకొల్పబడగలదు" అని అన్నాడు.

ప్రపంచంలో అన్నిజాతులూ పీడింపబడ్డవే. కాని ఆఫ్రికాప్రజలు అందరికన్నా మరీ పీడింపబడ్డారు. కాబట్టి వారికి శుభాకాంక్షలేకాదు తమకాళ్లపై తామునిలబడి స్వేచ్ఛాస్వాతంత్ర్యాల ననుభవించటానికి అవుసరమైతే మా కాయకస్తులు సహాయం చేయటం మాకు గౌరవంగా ఎంచుతాము.

ప్రస్తుతానికి ఆఫ్రికన్ విద్యార్థులు భారతదేశంలో ఫదువుకోటానికి ఉపకారవేతనాలనిచ్చాము. ప్రస్తుతం తక్కువైనా క్రమేణా అవి ఎక్కువ అవగలవు. ప్రతి ఆఫ్రికన్ విద్యార్థి ఇక్కడ తను చేస్తుకోవటమే గాక, భారతీయులకు తమను గూర్చి గూడ ఎన్నో విషయాలు నేర్పుతారని నేను భావిస్తున్నాను.

భారతదేశంలో మేముపీడింపబడ్డాము. మా అనుభవాలను బట్టి మేమేకాదు మరెవ్వరు పీడింపబడకూడదని మేము నిశ్చయించాం. స్వతంత్రానికి ఆలవాలమై, జాతి మత వివక్షత లేకుండా సర్వ మానవులకు సమానమైన అవకాశాలనుకల్పించే ప్రపంచ వ్యవస్థా నిర్మాణమే మా లక్ష్యం" అని నెహ్రూ ముగించాడు.

ఆర్జెంటైనా ఈజిప్టు రాయబార సంబంధాలు

బ్యూనస్ ఎయిర్స్, జూన్ 11: ఆర్జెంటైనా విదేశాంగ కార్యాలయంవారు ఈజిప్టుతో రాజకీయ సంబంధాలు ఏర్పరచుకున్నట్లు గత రాత్రి ప్రకటించారు.

భట్కల్ రేవుఅభివృద్ధి

జాన్ మత్తయి హామీ

బొంబాయి, జూన్ 10: భారతప్రభుత్వ రవాణాశాఖాసభ్యుడు జాన్ మత్తయి, భట్కల్ రేవు అభివృద్ధిచేసి సర్వించటానికి ఇక్కడ జరిగిన మైసూరు, మద్రాసు, బొంబాయిరాష్ట్రాల ప్రభుత్వప్రతినిధుల సమావేశంలో ఇలా అన్నాడు: భట్కల్ రేవును అభివృద్ధిచేసినందువల్ల పారిశ్రామికం గానూ, వ్యవసాయకం గానూ ముందుకువస్తున్న మైసూరురాష్ట్రానికి చాల ఉపయోగంగా వుంటుంది. కొత్తగా రేవును దేశంతో కలుపుతూ వేయవలసిన రైలు మార్గం 50 మైళ్లకు మించదు. ఇప్పటి ఈ రేవునుంచి ఆటే ఎగుమతి దిగుమతుల వివరాలు తెలియకపోవటంవల్లా. పడమటి తీరంలోని మిగతా రేవులను అభివృద్ధిచేయడంవల్ల ఎక్కువ లాభకరంగా వుంటుందన్న సూచనలవల్లా దీనికి ప్రతిబంధకాలు కలుగుతున్నవి. ఏదైనప్పటికీ ఆగస్టు మధ్యలో కొత్త ప్రభుత్వం ఏర్పడేవరకూ దీనిని గురించి తుదినిర్ణయం జరగదు. కొత్తగా ఏర్పడబోయే ప్రభుత్వానికి మానివేదికను మాత్రం అందచేయగలము."

మైసూరు ప్రభుత్వంతానా రేవుమీద అధికారాన్ని గాని భాగస్వామ్యం గానీ కోరటంలేదనీ రేవుకు 18 మైళ్ల దూరం దాకా తన ఖర్చుతోనే రైలువేయిస్తానని తెలియజేసింది. వ్యాపారాభివృద్ధికి రేవు ఏర్పడటమే తన ఆశయం అని తెలియజేసింది.

ఒక్క, మైసూరు విషయాన్నే గాక మొత్తం ప్రాంతాన్నంతా విచారిస్తే బొంబాయి రాష్ట్రంలోని కార్వారు, భట్కలు మద్రాసు రాష్ట్రంలోని మంగళూరు, కాల్పీలలో ఏది ఎక్కువ ప్రాంతానికి ఉపయోగపడితే దానిని వృద్ధిచేయాలని బొంబాయి మద్రాసు ప్రభుత్వాలు తెలియజేశినై. మంగళూరు, కాల్పీలలో దేన్ని వృద్ధిచేసినా అది మైసూరు, కూర్గు, దక్షిణ కన్నడ జిల్లాలకు ఉపయోగపడుతుంది. భట్కల్ వల్ల దక్షిణకన్నడానికి ఉపయోగంలేదని మద్రాసు ప్రభుత్వంవాదించింది రెండునెల్లలో ఈ విషయం నిర్ధారించబడుతుంది.

రైల్వేలపరిస్థితి

"యుద్ధానికిపూర్వం వాటితో చూస్తే అన్నిటిధరలు 100 కి 160 వంతులు పెరిగినై. రైల్వేటిక్కట్ల రేటు 12½ వంతులే పెరిగింది కాబట్టి ఈపెరుగుదల ఆంతగ ఆక్షేపణీయంకాదు'అని భారతప్రభుత్వ రవాణా సభ్యుడు డా॥ జాన్ మత్తయ్ బొంబాయి భారతవాణిజ్యమండలిలో ప్రసంగిస్తూ అన్నాడు. రైల్వేలు దేశాదాయంలో చాల ఎక్కువభాగాన్ని ఇస్తున్నవి అనే విమర్శకు సమాధానం చెపుతూ "ఇప్పుడు రైల్వేలమీద వచ్చేఆదాయమే ఇదివరకు కంపెనీల స్వాధీనంలో వున్నప్పుడూ పన్నుల కిందవచ్చేది. నేలబొగ్గుధర పెరగటంవల్లా, వేతనమన్‌రిపోర్టును అనుసరించి జీతాలను వృద్ధిచేయటమూ, మొదలైన ఇతరకారణాలవల్లా రైల్వే ఖర్చు చాల అధికమైంది. రైల్వే లెప్పుడూ దేశానికి లాభకరంగానే వుండాలి. అందుచేత టిక్కట్ల ధరలను ఇంకా పెంచవలసిన అవసరంకూడ వున్నది. ఐతే ఇప్పుడింకా ఆ ఆలోచన లేదు" అని ఆయన చెప్పాడు. రవాణాసౌకర్యాలు సరిగా లేవన్నందుకు ఆయన యిలా సమాధానం యిచ్చాడు. రవాణాసౌకర్యాలు సరిగా లేకపోయినందుకు వాగన్లు తక్కువ కావటం కారుకారణం; దేశంలోని కర్రలూ లాలవల్ల వాగన్లు వెంట వెంటనే తిరగటానికి వీలులేక పోతున్నది. రెండో కారణం; ఆహారపరిస్థితి. దీనివల్ల సహకారాన్ని తీసుకుని వెళ్లిన వాగన్లు తిరిగి వచ్చేటప్పుడుఖాళీగానే రావలసివస్తున్నది. మూడో కారణం; కార్మికులు నిజంగా బాధలుపడుతున్నారు కాని పనిచేసినప్పుడువారు సరిగా చేయటంలేదు. కొత్తవాగన్లు తయారుకాగానే ఈసమస్య కొంతవరకు పరిష్కరించబడుతుంది."

"రైల్వేలను పూర్వపు కంపెనీలు ఏర్పరచిన విభజనను మార్చవలసి వున్నదని నేను అంగీకరిస్తాను. దాని విషయమై ఆలోచిస్తాము. రైళ్లలో నేరములు చొచ్చకుండా రక్షణశాఖను ఆధికం చేశాము. ఇంకా అవసరమైతే వారిని పెంచుతాము. విపరీతగతి వారికి ఎక్కువ పెట్టేలను వేయుటకు ప్రయత్నిస్తాము. భారతదేశ విభజనలో రైల్వేల విభజనా ఒకటైనది అని ఆయన అన్నాడు.

త్వరలో కోల్కొనుట

జబ్బుపడిన తరువాత గాని, ఆపరేషన్ చేయించుకున్న తరువాత గాని, త్వరగా కోలుకోటానికి, ఎటువంటి వయసు గల వారికి కూడ విందోల శ్రేష్ఠమైనది. అని మిక్కిలి పోషణప్రదమైన టానిక్కు. బలమును కలిగించును. నిరపాయమైనది అమోఘముగా గుణమిచ్చును.
VINCOLA.

నోటీసు

మదరాసు స్మాల్ కాజ్ కోర్టు
నంబరు 819 of 1947
వాది:—గంధి నారాయణశెట్టి.
ప్రతివాది:—వంకదారి కొండయ్యశెట్టి, గోపాలపురం. [illegible]

ఇందుమూలముగా నెల్లరకు తెలియచేయునదేమనగా రు 1048-2-0 వసూలు నిమిత్తము పై వాది కోర్టు జప్తిగారిపట్ల 26-6-1947 తేదిన [illegible] చేసియున్నది. ప్రతివాది ఆదినం ఉదయం 11 ఘంటలకు హాజరుకానందుకుగా దావా డిక్రీఅవును.

బి. వెంకట్రామయ్య,
వాది వకీలు.

నోటీసు

ఇండియన్ కంపెనీల చట్టము 144(6) శెక్షను ప్రకారము జారీచేయబడిన నోటీసు

ఇందుమూలకముగా తెలియచేయడమేమనగా: 22-6-47 తేదీన హిందుస్థాన్ పిడియల్ ఇన్సూరెన్సు కంపెనీ లిమిటెడ్ వారి షేరు హోల్డర్ల సాధారణ సమావేశములో జరుగబోయే ఆడిటర్ల యెన్నికకు మెస్సర్స్ బ్రహ్మయ్య అండ్ సన్స్, రిజిస్టర్డు ఎక్కౌంటెంట్సు అండ్ ఆడిటర్సు, మద్రాసువారు సక్రమముగా నామినేటు చేయబడియున్నారు.

భట్లపెనుమర్తి రామకృష్ణారావు,
జనరల్ మేనేజరు, బందరు, 9-6-47.

కావలెను

మెట్రిక్ గాని, దానికి సమానమైన (మాథమేటిక్సు ఆప్షనలుగావుంటే మంచిది) అర్హత గానికలిగి, సెకండరీ గ్రేడ్‌కు కక్కువకాకుండ ట్రెయినింగు అయినవారు, ఎం. యి. స్కూలులో తెలుగున బోధించుటకు ఒక అసిస్టంటు టీచరు కావలెను. రు 35 1½-45 స్కేలు మీద నెలకు రు 40/- ల జీతమున్ను, రైల్వే టిబ్బందికి మంజూరుచేసిన డియర్ నెస్ అలవెన్సు, ఇంటి అలవెన్సు, ఇంకా ఇతర సదుపాయాలు గూడ యివ్వబడును.

డ్రిల్లు, ఆటలు మొదలైన విద్యార్థులకు కావలసిన ఆటపాటలలో సామర్థ్యంగల వారికి ప్రాధాన్యమివ్వబడును. వయస్సు, అర్హతలు, లాగడ అనుభవము, తెలుపుతూ, యోగ్యతాపత్రముల ఆసలు నకళ్ళతో దరఖాస్తులను, ప్రసిడెంటు, బి. ఎన్. రైల్వే ఇండియన్ స్కూల్సు, ఖుర్దారోడ్డు, పోస్టు ఖుర్దా, పూరిజిల్లా, అను అడ్రసుకు, 18-6-1947 తేదీలోగా చేరులాగున పంపవలెను.

MGB
SHARK liver OIL
ప్రతిగ్రాముకు 1500 ఐ. యు. జి. ల "ఎ" విటిమినులు, 100 ఐ. యు. జి.ల "డి" విటమినులుకలిగిన స్టాండర్డైజ్డు విటమిన్ ఆయిల్. ఇది విదేశములనుండి దిగుమతియైన కాడ్‌లివర్ ఆయిల్సు అన్నిటికంటె శ్రేష్ఠతమమైనది. ఆహారపోషణలోపము గల యీ రోజులలో మంచి పుష్టికరమైనఆహారముగా నుపయోగించును.
GOVERNMENT OIL FACTORY, Calicut

భెంగాల్ నాగపూర్ రైల్వే

ముఖ్యమైన నోటీసు

పూరీ, సఖిగోపాల్, భువనేశ్వర్ వద్ద పరధర్మయాత్రోత్సవము

(17 జూన్ 1947 నుండి 29 జూన్ 1947 వరకు)

ఈ ఉత్సవానికు వచ్చు యాత్రికులకు రైళ్లలో స్థలము నిమిత్తము బెంగాల్ నాగపూర్ రైల్వే అధికారులు అన్ని ప్రయత్నాలు చేయగలరు. ఐనను వారి కోచింగ్ స్టాకులో హెచ్చుభాగము ఇంతకరకు మిలటరీవారు ఇవ్వకపోవుటచేత, అవసరమైన అన్నిసౌకర్యాలూ ఏర్పాటు చేయలాలనందుకు చింతిల్లుచున్నారు. అయినా రైల్వేఅధికారులభద్రతవారు కున్న పరిమితముగు పెట్టెలతో యాత్రికుల ప్రయాణమునకు, వీలయినంతవరకు అన్ని సౌకర్యములను చేసెదరు. యాత్రికులకు ఇబ్బందికలిగే కొన్ని కొన్నివిషయాలు రైల్వేవారి స్వాధీనమునకు మించియుండుటచేత, సదరు విషయమును ప్రజలు గుర్తించెదరని విశ్వసించుచున్నారు.

పబ్లిక్ రిలేషన్సు & పబ్లిసిటీ ఆఫీసరు,
కలకత్తా రైల్వేలు.

ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వే.

నోటీసు

గుంటూరులో రావుబహదూర్ జాలయ్య మార్కెట్‌వద్ద 15-6-1947 తేదీలగాయితు, ప్రయాణీకులకు టిక్కట్లు ఇచ్చునిమిత్తము, రూరల్ బుకింగ్ ఆఫీసు తెరువబడునని యిందుమూలముగా ప్రజలకు తెలియజేయడమైనది.

కావలెను

మద్రాసు పట్టణమున
ఆంగ్లము అరవము మాట్లాడగల్గిన ఆంధ్రుడు జె. డబ్ల్యు. డిపోస్ గ్రేటానిక్ సేల్సుమన్ పనికి కావలయును. మంచి వేతన మెసగబడును. మద్రాసు నివాసులు మాత్రమే దరఖాస్తులు వారలయోగ్యతలతో 15-6-47 తేదీకి మించకుండ యీ ఎడ్రసుకు పంపవలయును.
వి. యస్. నారాయణ సన్సు,
H. O. కాకినాడ.
తూర్పుగోదావరిజిల్లా.

కంట్రోలు ధరలకు కళ్లజోళ్ల కలములు



అమెరికన్ కళ్లజోళ్లు రు 2/8, మీడియం రు 3/8, మేలురకం రు 4/8, సోలెక్ ఫ్రేము రు 5/8, మేలురకం రు 7/8. టీలో పవర్ కళ్లజోళ్లు రు 5/8, మీడియం 7/8, మేలురకం రు 10/8. మీ వయస్సు తెలుపుడు అమెరికన్ హాంకాన్ గోల్డన్ పాలిష్ రు 3/8, మీడియం రు 4/8, మేలురకం 6/8, 14 క్యారెటు గోల్డుపాలిష్ రు 8/8, మీడియం రు 13/8, మేలురకం రు 19/8 ప్యాకింగు విడిగా గోల్డన్ -/8/- మీడియం రు. 1/4/- లంగారు పాలి రు. 4/8-, 5/- రోల్డుగోల్డు..... కలము 24/- నిరరం పోస్టేజి -/12/- ఏ మూడింటి కైన మధ్యలో అరిండికి మించిన ఆర్డరు పై 12½% రాయితీ 12 వస్తువులపై 25% రాయితీ కలదు.
MODEL PEN SUPPLIERS,
Post Bag No. 6705, Calcutta (A.P.)

మనసారవందిన
ఎరుపు, తెలుపు, పసుపు, చురుకుగం అంటు పీంకుమున్యాదులను కండించును. పీసా రు 2-4-0 తపాలాపాపమునకు రందిని అత్తరు పీసా రు 1/- పోస్టేజి ప్రత్యేకం. పి. కె. పి. అండ్ కంపెనీ. ఆయుర్వేదసమాజం, పెరిదేపి, నెల్లూరుజిల్లా.

"ఈశ్వరుడు గనోకెవల్"
అన్నిసెగలను అద్భుతముగతగ్గించును
(అన్నిముదులమాత్రలలో)
ఈశ్వరఫార్మసీ, రాజమండ్రి.

ఏడు రూపాయలకు ఐదు గడియారాలు.

3 డి రిస్టు వాచీలు

2 మ్యూట్ రిస్టువాచీలు

ఫ్యాన్సీ న్యూశోల్డు అందమైన అధరములను వ్యాప్తిపరచుటకు కంపెనీవారు తమ కొనాదారులకు పైగడియారములను పుచితముగా పంచుటకు నిశ్చయించినారు. 4 జతల గాజులు డైమండ్ కట్టింగ్, 2 ప్రేలి పుంగరములు బాంబే ఫ్యాషన్, ఒక జత టాపులు, ఒక లాకెట్ చెయిన్, ఒక పెట్టెలో అయిదు గడియారములతో 25 అందమైన బహుమతులు యేడురూపాయలకే పంపబడును. ప్యాకింగు పోస్టేజి వగైరా రు 1-5-0 అదనము.
గ్యారంటీ:—నచ్చకపోతే ఖరీదు వాపసు. ఇటువంటి అవకాశము అరుదుగా లభించును. మీ అడ్రసు స్పష్టముగా వ్రాయండి. 7(2-72)
American N. G. Co. (A.P.M.) P.B. 61, Lahore.

డిస్పోజల్సు

రాండ్డ్ కార్గో లైటర్లు

ఆకడిలోని 502 ట్రాన్స్‌పోర్టేషన్ స్టోర్స్ డిపోద్దన్న ఈ దిగువ స్టోరులను కొని తీసుకొనిపోవుటకు సీల్డు టెండర్లు కోరబడుచున్నవి.

స్టోర్లు.	మొత్తము.	రిజర్వు ధర.
(1) కాంబ్రి కోర్డ్ లైటర్లు (K D.) 'B' టైపు (వాటిలో ఒక్కటి లోనికి చొరుచుకొని వచ్చిన రిటేనింగ్ బండ్లను, సరుకులను యెక్కించుటకు అనుకూలముగా తయారుచేయబడినది.)	3	ఒక్కొక్కటి రు. 3,500/-
(2) లార్జ్ సైజు రౌండ్ కోర్డ్ లైటర్లు, B టైపు	129 పాకేజీలు.	
6 టైపు పాకేజీలలో.		

టెండరు ఫారమునే వ్రాయవలసినది : టెండరు నెం DRC/C 111/29203.
చేరవలసిన ఆఖరుతారీఖు 30-6-1947. 30-6-1947 తేది సాయంత్రం 4 గంటలకు.
అంగీకారమునకు ఆఫర్లు తెరచి యుంచబడు తేది 30-7-1947.

ధరావతు సొమ్ము : ఇంపీరియల్ బ్యాంకులోగాని, రిజర్వుబ్యాంకులోగాని గవర్నమెంటు ట్రెజరీలోగాని డైరెక్టరు (డిస్పోజల్సు) మద్రాసు వారి పేర టెండరు విలువలో 10% కట్టి, ఆ చలానాగాని, రసీదుగాని టెండరుతో జతపరుపవలెను.

ఫారం Con 117 లోని షరతులకు లోబడి అమ్మకము జరుగును. డైరెక్టరు జనరల్ ఆఫ్ డిస్పోజల్సు, న్యూ ఢిల్లీవారి ఆఫీసులోగాని, రీజియనల్ కమిషనరు (డిస్పోజల్సు) మద్రాసువారి ఆఫీసులోగాని పదం ఫారము కూడదగ్గును.

రెండు టెండరు ఫారముల సెట్టు 1-కి రు 5/- చొప్పున రీజియనల్ కమిషనరు (డిస్పోజల్సు) మద్రాసువారికి నగదుగా గాని మనియార్డరు ద్వారా గాని పంపి టెండరు ఫారములు పొందవచ్చును. టెండరు రుసుము వాపసు యివ్వబడదు. టెండరు ఫారము ఒకరిది మరియొకరికి పనికొస్తుకొనగూడదు.

రీజియనల్ కమిషనరు (డిస్పోజల్సు) యునైటెడ్ ఇండియా లైఫ్ బిల్డింగు, ఎస్ప్లనేడ్, మద్రాసు వారిపేర టెండర్లు డబుల్ సీల్డు కవర్లలో పంపవలెను. టెండరు పూర్తిగాని, కొంతగాని అలాట్ చేయు హక్కు వారికే కలదు. అట్టి వారి నిర్ణయమే ఖాయము కనది

2-7-47 తేదీ బుధవారము 11 గంటలకు విజయవాడలో టెండరుదారుల సమక్షమున టెండరు బహిరంగముగా తెరవబడును.

స్థలమువద్దనే డెలివరీ చేయబడును. ఆఫర్లు అంగీకరించిన తేదీనుండి ఒక నెల లోపల స్టోర్సు పూర్తిగా తీసుకొనిపోవలెను.

స్టోరులను పరీక్షచేయుటకు పర్చేజు రీజియనల్ కమిషనర్ (డిస్పోజల్సు) మద్రాసు వారికి దరఖాస్తుచేసి పొందవచ్చును.

రీజియనల్ కమిషనర్ (డిస్పోజల్సు) సదరన్ సర్కిలు
యునైటెడ్ ఇండియా లైఫ్ బిల్డింగు, ఎస్ప్లనేడ్, మద్రాసు.

దాదాపు 68 సంవత్సరాలు పేరు పొందిన

రాణిమార్కు

పెంకులు

మూత్రమే వాడండి
మీ ఇంటికప్పు భద్రంగా ఉంటుంది
పూర్తి వివరములకు

కాలికట్ టైల్ కంపెనీ
పెరింథల్మన్ (దక్షిణపు మలబార్)

అన్నిచోట్లను యిజంట్లు కలరు.

స్థానిక సంస్థల ఎన్నికలు

కాంగ్రెస్ పాల్గొనరాదు

తూర్పుకృష్ణాజిల్లా కాంగ్రెస్ కార్యవర్గంవారి తీర్మానం

బందరు, జూన్ 7: "ప్రస్తుత పరిస్థితులలో స్థానిక సంస్థల యెన్నికలలో కాంగ్రెసు సంస్థ తరపున అభ్యర్థులను పెట్టుట పట్ల కాంగ్రెసువారులలో అభిప్రాయ భేదములు పెరుగుట, కాంగ్రెసు సంస్థ బలహీనపడుటయే ప్రత్యక్షపానముగా కనపడుచున్నది. కాన కాంగ్రెసు సంస్థలు తమ అభ్యర్థులను పెట్టరాదనియు, వ్యక్తులు వారి స్వంత బాధ్యతపై పోటీచేసుటగాన వచ్చుననియు రాష్ట్ర కాంగ్రెసు సంఘము వారికి యీ సంఘమువారు తమ అభిప్రాయము తెలుపుచున్నారు." అని తూర్పు కృష్ణాజిల్లా కాంగ్రెస్ కార్యవర్గంవారు నిన్న ఇక్కడ సమావేశమై తీర్మానించారు.

కాంగ్రెస్ సేవకుల సమావేశ తీర్మానాలు

ఈ జిల్లా కాంగ్రెస్ సేవకుల సమావేశం నిన్న నిక్కడ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ మాగంటి అంకినీడుగారి అధ్యక్షతను జరిగింది. ఈ దిగువ తీర్మానాలు చేశారు :

చల్లపల్లి యెస్టేటులో గల లంకల రైతులు కౌలుదార్ల రక్షణచట్టము ప్రకారము తమహక్కులను రక్షించుకొనుటకు జేసిన శాంతియుత ప్రయత్నాలకు సంపూర్ణ సానుభూతి చూపుచూ గాజులలంకలోని రైతులపై జరిగిన పోలీసు కాల్పులకు సంతాప సానుభూతులను వెల్లడిచేస్తూ చనిపోయినవారి కుటుంబములకు కాల్పులకు కారకులైన వారినుండి నష్టపరిహారం యిప్పించవలసినదిగా కోరడమైనది.

యీ సందర్భములో, ప్రభుత్వము వారికి మెమొరాండం సమర్పించి అనధికార విచారణకమిటీ వేయించినందులకు శ్రీమతి వల్లభనేని సీతామహాలక్ష్మమ్మగారినీ, రైతుల-జమీందారు తగాదాలను విచారించి సమగ్రమైన రిపోర్టు తయారు చేసి దానిని ప్రభుత్వమువారికి అందజేసిన తూర్పుకృష్ణాజిల్లా కాంగ్రెసు ఉపసంఘము వారినీ అభినందించడమైనది.

ధాన్యమునధరను పెంచుటకు పిలుపులేదనీ, బోనసనిచ్చుటయు జరుగదని ప్రభుత్వము ప్రకటించినది. కనుక కరువుజిల్లాలలో రైతులు దున్నడములకు పాల్పడుటకు ముందే పెట్టుపంట గల ఈ జిల్లా రైతులు జిల్లాని యోగమునకు పోగ మిగిలిన యావత్తు ధాన్యమును మిల్లులకు విక్రయించవలసినదనీ, రైతులకడ నున్న అదనపు ధాన్యమును వెంటనే మిల్లులకు విడుదల చేయుటకు కాంగ్రెసు సేవకులందరు తగిన ప్రోత్సాహము చేయవలెనని కోరడమైనది. ధాన్యము ధరల నిర్ణయించి రైతులకు అవసరమగు కొనుగోలు వస్తువు ధరలు తగ్గించి సప్లయి చేయవలసినదిగా ప్రభుత్వము వారిని కోరడమైనది.

ప్రభుత్వమువారు వెంటనే ఉత్పత్తి కొనుగోలుదారుల సొసైటీలయెడ తమ దృక్పథాన్ని మార్చుకొని సొసైటీల నిర్మాణములో పములను రద్దు చేసి వాటిని స్వచ్ఛముగా నడిపింపవలసినదిగా కోరకపోయినచో వానిని రద్దుచేసుకొనుటకు పర్మిషను యిప్పించవలసినదిగా కోరడమైనది.

దేశములో బ్లాక్ మార్కెట్టు లంచాల విధానములు పెచ్చుపెరిగినవూ ప్రభుత్వము తగిన చర్య తీసికోవలందుకు విచారిస్తూ వానిని రూపుమాపే తగిన తర్యలు ప్రభుత్వమువారు తీసికోవలసినదిగా యీ సభ వారు కోరుచున్నారు.

అధిక ఆహారోత్పత్తి క్రింద మంచాలు అయిన భూములు పెద్ద పెద్ద భూస్వాములకు మాత్రమే మంజూరు కాబడి పట్టి వారి స్వాధీనములో వేక నిరుపేదలైన వారికి కౌలు కివ్వబడి పోరు చేయబడుచున్నది. గాన అట్టి భూములు ప్రస్తుతము ఎరిగిన్నధీనములో వున్నవో విచారించి యీ సంవత్సరము తో గవర్నమెంటువారు యిచ్చిన గడువు అంతరుచున్నది గాన పేదల భూములను భూములు లేని నిరుపేద రైతులకు మంజూరు అయ్యి యిప్పించవలసి నదిగా ప్రభుత్వాన్ని కోరడమైనది.

గుంటూరు జిల్లా పత్రికా రచయితల సంఘం

గుంటూరు, జూన్ 9: ఈ జిల్లా పత్రికా రచయితల సంఘ సాధారణ సమావేశము ఈ నెల 15 వ తేదీ సాయంత్రం 4 30 గంటకు హోటల్ బృందావన్‌లో జరుగును. జిల్లా పత్రికా రచయితలందరు తప్పక హాజరు కావలెనని కార్యదర్శి కోరుచున్నారు.

కీ. శే. కొలాదండి గణపతిగారు

పాలకొల్లు, జూన్ 6: డాక్టరు కొల్లాదండి గణపతిగారు నిన్న మధ్యాహ్నము మరణించారని తెలియ పుట కు చింతిస్తున్నాము. వీరు ప్రాంతాలకు అల్లోపతీ వైద్యము తెచ్చినవారు వీరే. పది పన్నెండు గ్రామాల వారు వీరి సాయము ఉచిత వైద్యం చేసి సహాయపడినారు. (స్వ. వి.)

దొంగమగ్గాల తొలగింపు

చేనేత కాంగ్రెస్ సూచన

నిడుదవోలు, జూన్ 6: చెన్నపురి చేనేత కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ ప్రకాశ రోటయ్యగారిలా వ్రాస్తున్నారు: "నూలుపంపక విధానముక్రింద నూలును పొందుచున్న మగ్గాలలో కొంతమంది దొంగమగ్గాలు ఉన్నాయని, వాటిని తొలగించడంద్వారా యథార్థముగ పనిచేస్తున్న మగ్గాలకు నూలు సరిగా పెరగగలదు. కాబట్టి దొంగమగ్గాలను తొలగింపుటకు ప్రభుత్వమునకు సహాయపడవలసినదని పరిశ్రమలమంత్రి శ్రీ సీతారామరెడ్డిగారు ప్రకటన చేశారు.

దొంగమగ్గాలంటూపొంతే, అంగుడు బాగ్యత కాగ్రెస్ లిస్టిన జిల్లా అధికారులకే నూలు పంపకమును చేసేత సహకార సంఘాల పరంజేసి, చేనేత పారిశ్రామికులు పొందిన నూలుతో తయారైన బట్టలను ఆ సహకార సంఘాలకు అప్పజెప్పవలసినదని కోరడమువలన, దొంగమగ్గాలు అంటూపుంటే పూర్తిగా తొలగగలవు ఈ విధానమువలన నూలు, చేనేతవస్త్ర వ్యాపారములో గల మధ్యవర్తులు, వారి లాభాలు తొలగగలవు. కాబట్టి చేనేతబట్టల వినియోగదారులకు చౌకధరలకు బట్టలు కూడా అందగలవు.

ప్రభుత్వము యీ విధానమును అమలు పరచగలదని ఆశిస్తున్నాను.

చేనేత పరిశ్రమపై కంట్రోలుకు ప్రాతికూల్యం

గుంటూరు, జూన్ 8: ఈపూరి చేనేత కాంగ్రెస్ మహాసభ నిన్నను శ్రీ విద్వాన్ లక్ష్మీనరసింహంగారి అధ్యక్షతన జరిగెను. పశ్చిమ జిల్లా చేనేత కాంగ్రెస్ అధ్యక్షులైన శ్రీ తాళ్ళపల్లి భద్రదాసుగారు మాట్లాడుతూ ప్రస్తుతం ప్రభుత్వంవారు అమలు జరిపే చేనేత మజూరీల నిర్ణయము, పారిశ్రమ పతనమేనని ఉద్ఘాటించినారు. ప్రస్తుతం నిచ్చే బిడ్డిరూలుపై సగానికి సగం మజూరీలు తగ్గించి కంట్రోలు అమలుపరచుట కేవలం అన్యాయమనియు, యితర రాష్ట్రాలకు యెగుమతి అయేనూలు యీరాష్ట్రి పారిశ్రామికులకిచ్చుటే సమంజసమనియు, మజూరీల విషయమై పారిశ్రామికులను, తృప్తిపరచలేకపోవుటయు అటుల జరుగకున్న యెడల చేనేత కాంగ్రెస్ వారి నెల్లూరు మీటింగు తీర్మానమే గత్యంతరమనియు తీర్మానించబడినది.

చేనేతబట్టల ఉత్తరవు అతిక్రమణకు జరిమానా

మదరాసు, జూన్ 11: పాలకుర్తి మల్ రంగరాజన్ మాస్రియల్, బన్నీమల్ అనువర్తకులు 9-12-45 12-5-46 తేదీలలో చేనేతబట్టల ఉత్తరువు అతిక్రమించి వ్యాపారంచేసినందుకు రాజధాని ప్రధాన మేజిస్ట్రేటు నిన్నటిరోజున వారలకు చెరి రూ 250 జరిమానా విధించిరి.

విశాఖజిల్లా విభజన

చెన్నపురి, జూన్ 11: విశాఖజిల్లా విభజనకు అనుకూలంగా రెవెన్యూబోర్డు వారు నివేదిక పంపించారని తెలుస్తోంది.

శాస్త్రపరిశోధన కౌన్సిలు సభ్యత

మదరాసు, జూన్ 11: మదరాసు ప్రభుత్వ పరిశ్రమలమంత్రి శ్రీ పెంచల సీతారామరెడ్డిగారిని శాస్త్ర, పారిశ్రామిక పరిశోధన సంఘ సభ్యునిగా గవర్నరు జనరలుగారు నామినేటు చేసిరి.

ఏజెన్సీ ప్రాంతాల అభివృద్ధి

పోలవరం, జూన్ 5: చెన్నపురిలో పుండే ఏజెన్సీ ప్రాంతాలన్నిటికి ఒక యూనిటుచేసి, పథకములను వారు టకు ఒక పలహా ఇచ్చుం కియమించాలని ప్రభుత్వాన్ని కోరుతూ గౌడి పోకర యూనియనుసంఘంవారు మొన్నను ఒకతీర్మానం పరిశీలించారు. సభకు భువనగిరి చక్రధరరావు యదార్థాగ్యబలగారు అధ్యక్షత వహించారు.

శ్రీ క్షేత్రమ గారాబా మల్లేశ్వర ఆంధ్రగ్రంథాలయ రజతోత్సవం

వెలూరు, జూన్ 8: స్థానిక శ్రీ భువనగిరి మల్లేశ్వరాంధ్ర గ్రంథాలయం రజతోత్సవం జూలైలో జరుగనుందనీ, అభిమానులు వచ్చి వెలగ వలసినదనీ, వ్యాసులూ పంపితే పబ్లిక్‌లో ప్రచురించుకునేందుకు కార్యదర్శి పట్టు వంకటేశ్వర్లుగారు వ్రాస్తున్నారు.

సభలు - సమావేశాలు

జూన్, 15 వ తేదీ ప్రొద్దుటూరులో కడప జిల్లా వ్యవసాయ పరిషత్తు ఏర్పాటు దారుల మహాసభ శ్రీ నాకిరెడ్డి గారిచే ప్రారంభోత్సవం జరుగుతుంది.

జూన్ 21 వ తారీఖున బాపట్లలో బాపట్ల తాలూకా ప్రాథమికోపాధ్యాయుల మహాసభ శ్రీ పి లక్ష్మీనరసిగారి అధ్యక్షతన జరుగుతుంది.

మద్రాసు తమిళ మంత్రుల ప్రచారము

కృపలానీ, రాజన్‌బాబులకు లేఖ

విశ్వనాథంగారికి సుబ్బరాయన్ సమాధానం

చెన్నపురి, జూన్ 11: మద్రాసులో పరిషోద్దులకూర్చి తమిళ మంత్రులు చేసే అక్రమ ప్రచారాన్నికూర్చి విమర్శిస్తూ మద్రాసు మంత్రులకు వ్రాసిన జాబు పద్ధతికి కాంగ్రెసు అధ్యక్షునకు, రాజ్యాంగపరిషత్తు అధ్యక్షునకు శ్రీ కె. విశ్వనాథంగారు జాబులు వ్రాసిరి. కృపలానీగారు జాబును అందుకున్నట్లు మాత్రం, గమనించినట్లుగా మాత్రం ప్రత్యుత్తర మిచ్చిరి.

సుబ్బరాయన్ సమాధానం

శ్రీ విశ్వనాథంగారు వ్రాసిన జాబుకు సమాధానంగా మద్రాసు శాసనసభ పక్షనాయకులు డా॥ సుబ్బరాయన్ గారు, తాము కోటిరెడ్డిగారు మాట్లాడినమీదటనే సమాధానము ఇచ్చితిమిగాని ప్రత్యేకముగా మాట్లాడలేదని వ్రాసినట్లు తెలియుచున్నది.

వెంకట్రావుగారి లేఖ

తాము అప్రముత్తులమయ్యే ఉన్నామనీ, తమిళ మంత్రులకు హెచ్చరించియున్నామనీ, గౌ॥ కళా వెంకట్రావుగారు శ్రీ కె. విశ్వనాథంగారికి సమాధానమిచ్చినట్లు తెలియుచున్నది.

తమిళనాడులోని 36 లక్షల ఆంధ్రులు

కొత్త రాజ్యాంగములో హక్కుల రక్షణలు

తిరునల్వేలిజిల్లా దక్షిణాంధ్ర భాషాపరిరక్షణ జాయింటు కార్యదర్శి యగు శ్రీయుత జోగ్యాల కృష్ణమూర్తి పంతులుగారు యిట్లు వ్రాయుచున్నారు:

ఇతర రాష్ట్రములలో అల్పసంఖ్యాకులుగానున్న ఆయా భాషాప్రయుక్త అల్పసంఖ్యాకవర్గముల హక్కులను తేమలాభములను కాపాడుటకై కొన్ని అధికరణ నిబంధనలను రాజ్యాంగచట్టములో చేయవలసియున్నదని అఖిలభారత భాషాల్పసంఖ్యాక సమితి మహాసభకు అధ్యక్షులైన డా॥ రాధాకృష్ణన్ ముఖర్జీగారు గట్టిగా వాదించుచుండిరి. మద్రాసురాజధాని ఆంధ్ర తమిళ కేరళ కర్ణాటక రాష్ట్రములుగా విభజింపబడవచ్చును. తమిళ రాష్ట్రములో 36 లక్షలకు పైగా ఆంధ్రులు కలరు. వీరు ఆంధ్రభాషనే మాటాడుచున్నారు. కానీ వీరు తమ మాతృభాషాజ్ఞానమును వృద్ధిచేసికొనుటకు తగిన విద్యాబోధనా సౌకర్యములు యీ తమిళనాడులోని ఆంధ్రులకు లేవు. ఇచట ఆంధ్రుల పిల్లలకు తెలుగులో విద్య నేర్చుటకు ప్రయుమరీస్కూళ్లు ఏర్పాటు కావలెను. అంతర్జాతీయ న్యాయశాస్త్రముల ప్రకారము యిట్టి విద్యాసౌకర్యములు అల్పసంఖ్యాకవర్గములకు అందవలెనని డా॥ ముఖర్జీగారు చెప్పిరి.

కనుక, కొత్తగా తయారుచేయబడుతున్న భవిష్యత్ రాజ్యాంగ విధానంలో యిట్టి సూత్రాలు బోధనాసౌకర్యము లందుటకు తగిన నిబంధన ఉండవలెను.

భారతదేశానికి బర్మా బియ్యం

బర్మా విద్యాపంత్రి ప్రకటన

మద్రాసు, జూన్, 11: భారతదేశంలో ఏర్పడిన ఆహార సమస్యను పరిష్కరించడానికి బర్మా సాయపడుతుందని వరసు ప్రధాని "నాదిశ్వాసం" అని బర్మా వ్యవసాయశాఖ మంత్రి యు బ్దుల్ రజాక్ తెలియజేస్తున్నారు.

ఆయన చేసిన ఖరీదైన వాగ్దానాన్నది. బర్మా ప్రజలు తమ పోరాటాన్ని మేము బలపరిచి, లేదనక ఎదురుకు చేయుతిస్తారు" అన్నారు. బర్మా కమ్యూనిస్టులు ఆయన ఈ ప్రకటనను ఖండించారు. కమ్యూనిస్టులలో ఒకరు మాట్లాడుతూ "మేము ఈ ప్రకటనకు వ్యతిరేకం. మా ప్రధాని నిరూపణయు, ఆ విధానమును తెలియజేయవలెను.

నోటీసు

రైస్ అండ్ ఆయిల్ మిల్లు అద్దెకు
సబ్ కంట్రాక్టు, ఆయిల్ మిల్లు
విక్రయం ప్రకటన

గుంటూరుగ్రామములోని, కృష్ణా మర్కంటైల్ రైసు ఫ్యాక్టరీని అనగా (గుంట ఫ్యాక్టరీ) శ్రీ వేణుగోపాల రైస్ అండ్ ఆయిల్ మిల్లు ఆలపాటి హనుమయ్య సన్ వంబూరు వెంకట్రావు కంపెనివారు సంవత్సరం 1-కి రు 6,500/- చొప్పున అద్దెకు తీసుకొని సదరు ఫ్యాక్టరీలోని 3 యోస్సెల్లర్లు, 1 ఫిల్టరు ప్రెస్సు వగైరా మిషనరీలు స్థాపనచేసినవి కంటిన్నీ, ఇతరరకు సబ్లెట్ చేసుకొనుటకు కంటిన్నీ యీకనుంగు తిరిగి అప్పగించుటకు 14-6-47 నేది లోయందు 31-12-48 నేది వరకు సంవత్సరము 1 కి రు 6,500/- లు ది కృష్ణా మర్కంటైల్ రైస్ ఫ్యాక్టరీ వారికి వారున్నూ గా వు పబ్లిక్ తెల్లా కుల లాయ్యగారున్నూ వ్రాసుకున్న అద్దె ఎగ్రిమెంటు మరగలేల ప్రకారం తీర్పొందుచూ 31-12-48 తేదీన అందులో విరిచిన 3 యోస్సెల్లర్లు, 1 ఫిల్టరుప్రెస్సు అ గుకు సంబంధించిన మిషనరీ తీసుకువెళ్లకండేమనుతో అద్దెకు ట్రాకుకు విక్రయించబడును గనుక 30-6-47 తేది సాయంత్రము 4 గంటలలగాయతు సదరు ఫ్యాక్టరీద్ద బహిరంగముగా వేలము వేయబడును. గనుక పాట షరతులు పాట కాలమందు తెలుపబడును.

గుంటూరు, 30-5-47 } తిరువీధుల నాగేంద్రం, ఆక్షన్ బ్రోకర్.

ఉబ్బసము

శ్రీలంక 5 కొండ మీద లిక (రిజిస్టర్డ్) ఒక్క హర్బదుతో ఉబ్బసమును పూర్తిగా పోగొట్టును. 3-7-47 పూర్ణిమనాడు తీసుకోవలెను. కొలంబో నగరములో వారుండు.

Brahmachari G. Das, Sri Sidh Brahmacharya Seva Ashram, P.O. Chitrakot U P

చెడిన ఆరోగ్యము కోల్పోయిన బలము, మెదడు, నరముల సంబంధమైన బలహీనత, నీరసము, ఇతర పురాణాత్మ్యములు మొదలైన జబ్బులతో బాధపడుచున్న రోగుల సౌకర్యమై, యోగ్యత, జ్ఞాపకశక్తి గల స్త్రీలు, పురుషుల సాధారణ సూచికీర్తి, మేము "క్లినికల్ డిపార్టుమెంటు" నిర్వహిస్తున్నాము.

మంచి శ్రద్ధతో స్వయంగా చికిత్సచేయబడును. నిపుణుల సలహా లభించును.

మీరు స్వయముగా మా వైద్యశాలకు రాలేకపోయినచో, మీ వ్యాధి గురించి పుట్టు పూర్వోత్తరములు వివరముగా వ్రాసి, మీ అభ్రసుతో స్టాంపు అంటించిన కవరును పంపి, సలహాలు, వ్యాధి నిరూపణయు, చికిత్స విధానమును తెలియజేయబడును.





జాబులు ఇంగ్లీషులో వ్రాయవలెను.

HERING & KENT
Box 323.
761-763, Hornby Road, Fort Bombay

చల్లగానుండుటకు ఎట్లు

తాతా వారి ఓడికోలోన్ జనులకు ఒక ముఖ్యమైన పరిశోధనగా త్వరగా తయారగుచున్నది. కుంకుమపువ్వులుగా దానిని వాడి చూచినట్లయిన, కడిమి కలిగినట్లయిన, నీవు ఎంతో చల్లగా ప్రశాంతముగా, ఎక్కువపొందికతో నుండెదవని గమనించుము.

1. నీ ప్రాతఃకాల స్నానమునందు కొద్ది చుక్కలు నీ దుస్తులతో నిండుగా పెట్టుము. అది నీకు సుగంధపవనము చేకూర్చి, శ్రేయస్కరమగును.

2. క్షౌరము తరువాత, దుస్తులను ధరించు సమయమందు శరీరముయొక్క రంధ్రములు కొద్దిగా తెరచుకొనియుండి చల్లదనము కలుగుచు తత్ఫలితముగా తత్ఫలితముగా చేయగలదు.

3. కష్టమైన పత్రములతో మరియు అంతర్జాతీయ పోరాటము చేయుచున్నప్పుడు నీ నుదుటిపై కొద్దిగా శ్రమతీర్చుటకు, కొద్దిగా ఓడికోలోన్ బిళ్ళ నీ నుదుటిపై ఉంచుము.

4. ప్రయాణము చేయునప్పుడు తాతా వారి ఓడికోలోన్ వెంట తీసికొని వెళ్లుము. నీ అలసటను, శ్రమను పోగొట్టి మరియు మనోధైర్యమును నిల్పి ఉత్సాహముగా నుంచును.

ఎల్లప్పుడు
ఏకు సహకారి

తాతా వారి ఓడికోలోన్
తాతా ఆయిల్ మిల్స్ కంపెని, లిమిటెడ్.

EDUCATIONAL

WANTED FOR THE T.M RAO High School, Bhattiprolu, an able and experienced Headmaster (an Andhra) on Rs. 150/- per mensem from 1-7 47. Apply to the Correspondent immediately, stating caste, age, experience as Headmaster, and enclosing references, if any.

స్కూల్ బుమివాలి

ది 23 జూన్ 47 తేదీనుండి

జి. వి. సుబ్బారావుగారి
డైరెక్షన్‌క్రింద తిరిగి ప్రారంభింపబడును.

అడ్మిషనులు ఇప్పుడు దొరకును.
ప్రాస్పెక్టసు ఫారముల కొరకు వ్రాయండి.

ది స్కూల్ బుమివాలిపోస్టు,
తూర్పు జిల్లా.

అధికశ్రమకు కావలసిన విశ్రాంతికి

మెలోనువాడుడు

వేడిమి కలిగిన ప్రదేశములలో నివసించు నీరసములు నిద్రారాహిత్యమును నిద్ర లేకుండును. ఎటువంటి సమయములలో కూడా నిద్ర, విశ్రాంతులకు బైస్కులు చేయబడినది.

MILO

బలవర్ధకాహారమైన "మైలో"ను వాడుడు. "నెస్లే" కంపెనివారిది.

A NESTLE PRODUCT

హిమాని
గ్లిసరైను సబ్బు
ప్రతిదినము స్నానము
సౌందర్య దోహదములలో
అగ్రగణ్యము.
హిమాని వర్క్స్ * కలకత్తా
మద్రాసు రాజధానికి సోల్ డిస్ట్రిబ్యూటర్సు:
ఎం. కె. ఏ. అండ్ కంపెనీ,
23 వైనియప్పనాయకన్ వీధి, మద్రాసు.

ఖచితముగా చేయబడిన
"భారత్"
కాఫీ గ్రయిండరు



తోడ్పడినంతు:
ఎం. రామయ్య
R.P.జనరల్ అండ్ మెషినరీ యింపోర్టర్సు,
"శ్రీకృష్ణాబిల్డింగ్సు" అవెన్యూరోడ్డు
బెజవాడ రుసిటి.

అనేకసంవత్సరాలుగా భారతనారీ మణులకు విశ్వసనీయంగా సేవ చేసి, లోత్రప్రవృత్తిగా ఆదరపడదగినవగ్రాశేయ ఔషధమనే ప్రతిష్ఠ నార్జించి స్థిరపరచుకొన్నది.
లోధ్రమ వాడితే మంచి రోగ్యమూ. బలమూ చేకూరుతాయి

కేసరికుటీరము లిమిటెడ్,
మద్రాసు 14.
ఒరిస్సా, నైజామ్ డొమినియన్సు,
ఆంధ్రజిల్లాలు
తమిళనాడులకు ఏజెంట్లు:
సీతారామ జనరల్ స్టోర్సు,
బరంపురం, నికింద్రాబాదు, బెజవాడ, మధుర.

శ్రీ చిత్రకోట దమనాశేక
వనమూలిక
ఉద్భవం: దారపదేవను పై మూలిక ఒక్క హెక్టారు 3-7 47 తేది పౌర్ణమినాటిరాత్రి. పేరు దాని. వెంటనే పుష్పించి పూర్తిగా నయమవుతుంది. హిందీలోగా, యింగ్లీషులోగాని కాబుబ్రాయండి.
Manager,
SHIRI HITRAKUT DAMA NASAK
AYURVEDIC SEVA ASHRAM,
CHITRAKUT, Banda/

గనేరియామిక్చర్
సెగరోగములనుగ్యారంటీగా కురుర్చును.
సీసా 1 కి రు. 3-0-0
దుర్గా మెడికల్ హాల్, బెజవాడ.

డబ్బు జాగ్రత్త

నీవు పొదుపైన మనిషి వవవచ్చు; అంచేత, నీ డబ్బును జాగ్రత్తగా ఖర్చుపెట్టుకోవచ్చును. లేదా నీకు మంచివని తోచిన సరుకులకోసం డబ్బు ఖర్చుచేయడం నీకు సరదాగాఉండవచ్చును. నీవు దూబరగొండివైనా, కాకపోయినా, ధరలిలా అధికంగా ఉండాలని కోరవుగదా ఎంత డబ్బు పెట్టినా, వచ్చే సరుకు తక్కువే. ధరల్ని తగ్గించడానికి తోడ్పడకూడదూ? అది చాలా సులభం. జీవితానికి ముఖ్యంగా అక్కరలేనివాటిని వేటినీ కొనకు.

నీకు సాధ్యమైనంత మిగిల్చి, మిగిలినదాని నీ క్రిందివాటిల్లో దేనిలోనైనా నిల్వచేసుకో:—

ఇన్సురెన్సు, సహకార సంఘాలు, పోస్టాఫీసు సేవింగ్స్ బాంకు ఎకౌంట్లు, సేవింగ్స్ బాంకు ఎకౌంట్లు, నేషనల్ సేవింగ్స్ సర్టిఫికేట్లు, ప్రభుత్వ ఋణాలూను. నీ డబ్బు సురక్షితంగా ఉండడమే కాకుండా, మంచి లాభంకూడా వస్తుంది.

భూములు, ఇళ్లు, నగలు, వెండి బంగారాలు, ఆహార పదార్థాలు, పుష్పోత్పత్తి సరుకులు కొనకు. ఈ ధరల్లో వాటిని కొనడం చాలా నష్టకరం.

ధరల్ని అరికట్టు
అనవసరంగా ఖర్చుపెట్టకు
భారత ప్రభుత్వం, న్యూ ఢిల్లీ, ఫైనాన్సు డిపార్టుమెంటుచే ప్రకటింపబడినది.
AC-231 TG

Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, No. 7, Thambu Chetty street, G. T. Madras.

కర్నూలు జిల్లా ఆహారస్థితి

కలెక్టరు సమీక్ష

కర్నూలు, జూన్ 10: ఈ జిల్లా ఆహారసంఘ సమావేశం మొన్న శనివారం జిల్లాకలెక్టరు శ్రీ యు. ఆర్. బంగారాప్పగారి అధ్యక్షతను జరిగినపుడు కలెక్టరుగారు జిల్లా ఆహారపరిస్థితి విషయమై సింహావలోకనము చేయుచు గత వారములో కర్నూలు నంద్యాల మొదలగు రేవనింగు ప్రాంతములలోని ఒకదినము స్టాకులేక పరిస్థితి యేర్పడినదనియు ప్రభుత్వమువారు యివ్వవలసిన కోటాలో మార్చి, ఏప్రిల్, మే నెలల కోటాల క్రింద యింకను 1030 టన్నులు బియ్యము రావలసియున్నదనియు రేవనింగు అమలులో నున్న ప్రాంతములలో తప్ప యితర ప్రాంతములకు బియ్యము యిచ్చుటకు వీలులేక పోయినదనిరి.

ధాన్యసేకరణ విషయమై మాట్లాడుచు మెట్టధాన్యము 15,000 టన్నులు వసూలు చేయవలసి యున్నను 2789 టన్నులే వసూలు చేయగలిగిరనియు, పత్తికొండ, కోసు తాలూకాలు తమ కోటాకంటె యెక్కువ యిచ్చి తమ ధర్మమును నెరవేర్చిరనియు యిదే విధముగా తక్కుగల్లి కూడ సహాయపడినదనియు, నంద్యాల, కర్నూలు తాలూకాలలో ప్రజలు ధాన్య సేకరణకు సహాయపడకుండుటయే గాక కొన్ని స్థలాలలో అడ్డంకులు కూడ కలిగించుచున్నారని తెలుపుచు యీ విషయములో జిల్లా కమిటి సభ్యులు శ్రద్ధవహించి పని చేయవలెనని కోరిరి.

జిల్లాలో పశువులకు పేరుతెగను పిట్టు పెట్టట అలవాటుగా బట్టి ఒక జత పశువులకు 8 పౌనుల వంతున ఏప్రిల్ నెలనుండి సెప్టెంబరు నెలవరకు యివ్వవలసిన దనియు యిప్పుడు ధూములకు యెరువుగా మాత్రం దీనిని యిచ్చుచున్నారు. కాబట్టి పైనకు చాల యిబ్బందిగా నున్నదనియు తెలుపుచు తీర్మానింపబడెను.

పత్తికొండ తాలూకా ఆహార స్థితి

పత్తికొండ తాలూకా కాంగ్రెసు కమిటి కార్యదర్శి శ్రీరాములుగారు తాలూకా ఆహార పరిస్థితి విషయమై ఒక ప్రకటన చేయుచు గత వారం బియ్యం స్టాకులేనందున పత్తికొండలో ప్రజలకు పూర్తిరేషను యివ్వక అర్ధరేషన్ యివ్వవలసివచ్చినదనియు బయట ప్రాంతముల నుండి సరకురాక ధాన్యసేకరణనుండియే యివ్వవలసినదనియు, నందికొట్కూర